నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
శనివారం జూన్ 29, 2024 www.navatelangana.com

నేడు పస్రా గ్రామపంచాయతీ తై బజార్ వేలం

పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎన్ సృజన్‌కుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు పస్రా గ్రామపంచాయతీ తైబజార్ వేలం నిర్వహిస్తున్నట్టు పస్రా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎన్ సృజన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నేడు సాయంత్రం 3గంటలకు పంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహిస్తామని అన్నారు. పంచాయ నిబంధనలకు లోబడి పేసా చట్టం 1996 అనుసరించి ఆదివాసి గిరిజనులు మాత్రమే వేలంలో పాల్గొనాలని అన్నారు. రూ.50వేల డిపాజిట్ డీడీ, షెడ్యూల్ ఫామ్ రూ.200 వేలంకు ముందే కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందన్నారు. వేలం దక్కించుకున్న వ్యక్తి నుంచి కోట్ చేసిన మొత్తంలో 3/4 వంతు డబ్బులు పంచాయతీ కార్యాలయంలో చెల్లించి రసీదు పొందాలన్నారు. ఏడు రోజులలో సొంత ఖర్చులతో కాంట్రాక్టు అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. నాలుగు కాలీ బ్యాంకు చెక్కులను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం పంచాయతీ కార్యాలయంలో సంప్రదించొచ్చని అన్నారు.

ఏనుమాముల మార్కెట్ టెండర్లు ఖరారు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని పలు పనుల కోసం గురువారం జాయింట్ డైరెక్టర్ అనుమతి తో మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి టెండర్లను ఖరారు చేశారు. ఈపనులు జులై 1నుండి 2025 మే 31 వరకు అమ లులో ఉంటాయని అధికారులు తెలిపా రు. మిర్చి యార్డు క్లీనింగ్ జె ప్రణయ్ రూ. 4.95 లక్షలు, కాటన్‌యార్డు క్లీనింగ్ సీహె చ్ సుధాకర్ రూ.5 లక్షలు, పసుపు యార్డు క్లీనింగ్ వి నర్సింగ్ రూ. 4 లక్షలు, ధాన్యం యార్డు క్లీనింగ్ కే వెంకటేశ్వర్లు రూ. 3.29 లక్షలు, కూరగాయల యార్డ్ క్లీనింగ్ సి హెచ్ అర్జున్ రూ.13.75 లక్షలు, టాయిలెట్స్ క్లీనింగ్ రమేష్ రూ.2.50 లక్షలు, కాటన్‌యార్డ్‌లో క్యాంటీన్ ఐలోని రాజు రూ.3.80 లక్షలతో టెండర్లు దక్కించుకున్నారు.



విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కెఎంసీని ఎస్ఎఫ్ఐ ముట్టడి

నవతెలంగాణ-వరంగల్

అలైడ్ హెల్త్ సైన్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. అలైడ్ హెల్త్ సైన్స్ ద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం కాకతీయ మెడికల్ కాలేజీని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టిన అలైడ్ హెల్త్ సైన్స్ కోర్సుల్లో కనీస వసతులు లేక సరైన పాఠ్యాంశాలు లేక బోధన సిబ్బంది కొరతతో ఈ సంవత్సరం 97శాతం మంది ఫెయిల్ అయ్యారన్నారు. కోర్సు మొదలై రెండేళ్లు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు స్కాలర్షిప్, స్టైఫండ్ గాని ఇవ్వలేదన్నారు. కనీసం హాస్టల్ సదుపాయం కూడా లేదని వాపోయారు. విద్యార్థులకు సరైన సి లబస్ రూపొందించాలని, క్వాలిఫైడ్ బోధన సిబ్బందిని నియమించాలని కోరారు. కోర్సులో చేరిన ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని, స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బీరెడ్డి జస్వంత్, జిల్లా ఉపాధ్యక్షురాలు పరి మళ, బాధ్యులు రవి, కుమార్, సాయికిరణ్, ప్రశాం త్, హార్షిత, శివ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ - పర్వతగిరి



వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ బి నరసింహస్వామి తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం డాక్టర్లతో కలిసి రోగులను పరీక్షించారు. అనంతరం ఆయన అవగాహన కల్పించారు. వర్షాకాలం లో ఈగలు, దోమలు రాకుండా ఇంటి పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వలు ఉంచొద్దని అన్నారు. చెత్తా, చెదారం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. రోగుల కోసం తగిన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. వైద్యులు తిరుపతిరెడ్డి, రాజేశ్వర్, సారంగపాణి, విజయ్ కుమార్, మానస రెడ్డి, రాజ్‌కుమార్, భరత్, స్టాఫ్ నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో సదరం శిబిరం సక్సెస్

వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించిన సదరం శిబిరం విజయవంతమైందని ఆస్పత్రి చీఫ్ సూపరిండెంట్ బి నరసింహ స్వామి తెలిపారు. వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 60 మంది దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అర్హులైన దివ్యాంగులందరికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం నుండి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు డీఆర్‌డీఏ పెన్షన్ విభాగం అధికారులు పేర్కొన్నారు. ఈ శిబిరంలో వైద్యాధి కారులు డాక్టర్లు చందూనాయక్,నరసింహారెడ్డి, వేణు, భరత్, వీరయ్య డిఆర్ డిఏ సదరం విభాగం అధికారులు శైలజ, కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

'మంచినీటి ట్యాంకుల శుద్ధీకరణ'

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రం లోని పలు మంచినీటి ట్యాంకుల శుద్ధీకరణ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శంకర్ మాట్లాడారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నెలలో 1,11,21 తేదీలలో గ్రామాల్లోని ట్యాంకులు శుభ్రం చేయించి తాగునీరు అందించాలని ఆదేశించిందని అన్నారు. గేట్‌వాల్స్ లీకేజీలు ఉన్న చోట మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈ శుద్ధీకరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, పర్వతగిరి పంచాయతీ కార్యదర్శి సాల్లూరి రఘు, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా వీవీ గణేష్‌కుమార్

నవతెలంగాణ - పర్వతగిరి



మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ ఎఫ్ఏసి ప్రిన్సిపాల్‌గా వీవీ గణేష్ శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన పి శ్రీదేవి విదేశాలకు వెళ్లడంతో ఆమె స్థానంలో గణేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి జి లింగారెడ్డి, కో-ఆర్డినేటర్ జయరాజ్, పాఠశాల(కళాశాల) ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఘనంగా పివీ నరసింహారావు జయంతి

నవతెలంగాణ - పర్వతగిరి



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం భారత రత్న, మాజీ ప్రధాని పీవీ నర్సింహా రావు 103వ జయంతిని కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కూసం రాంచందర్, దారం పూర్ణచందర్, కొమ్ము రమేష్, భాస్కర్,కిషన్, ముదురుకోళ్ల రమేష్ ,రాజు ,వెంకన్న, కుమారస్వామి, సావిత్రి ,సుల్తానా, పోకల శంకర్, వంగసాయి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కిరాణా,పాన్ షాపుల్లో పోలీసుల సోదాలు

నవతెలంగాణ - పర్వతగిరి



వర్ధన్నపేట మండల కేంద్రంలో శుక్రవారం పలు కిరాణ,పాన్ షాపుల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. వరంగల్ జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్ వంటి మత్తు పదార్థాలను నివారించేందుకు సోదా లను నిర్వహించారు. కిరాణం, పాన్ షాపుల్లో సోదాలు నిర్వహించిన పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేసి నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసు కున్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం : మంత్రి సీతక్క

నవతెలంగాణ-మంగపేట

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం మండలానికి వచ్చిన సీతక్క మండల కేంద్రంలో రూ.కోటి28లక్షల నాబార్డ్ నిధులతో నూతనంగా నిర్మించిన సహకార వ్యవసాయ సంఘం నూతన భవనాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడారు. తమ ప్రభుత్వంలో రైతులకు కల్తీ లేని విత్తనాలను అందించడంతో పాటో రైతు రుణాలు కూడా మాఫీ చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి రైతుకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో పట్టాలు లేకుండా సాగు చేసుకుంటున్న రైతులకు కూడా రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో ములుగు జిల్లాలో కొన్ని అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరిగిందన్నారు. గోదావరి వరద ముంపునకు గురయ్యే గ్రామాలను రక్షించడానికి చేపట్టిన కరకట్ట నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో నూతన టెక్నాలజీని ఉపయోగించి ఎంతటి వరదలైన తట్టు కునేవిధంగా నిర్మించిన కరకట్టలను పరిశీలించి డిజైన్ చేయడంలోనే ఆలస్యం జరిగిందన్నారు. నూతన బస్టాండ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన కస్తూరిబా హాస్టల్‌ను ప్రారంభించడంతోపాటు కరకట్ట పనులను ప్రారంభిస్తామన్నారు. పంచాయతీరాజ్‌శాఖ రూ. 250 కోట్లు, ఆర్అండ్‌బీశాఖ రూ.80 కోట్లు, అభివృద్ధి పనులకు సంబంధించి రూ.100కోట్లు మంజూరయ్యాయన్నారు.

నూతన హంగులతో గోదావరికరకట్ట నిర్మాణం



ఏటూరునాగారం ఐటీడీఏ : ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండలం రామన్నగూడెం సమీపంలోని గోదావరి కరకట్టను శుక్రవారం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, ఏఎస్పీ మహేష్ పరిశీలించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ... ఇటీవల కరకట్ట బలోపేతానికి ఇరిగేషన్‌శాఖ నుండి కొత్త డిజైన్ తయారు చేశామన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వరదలు మన గోదావరిలో కలవడం, జంపన్న వాగు నుండి వచ్చే వరదలు గోదావరిలో కలవడాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు కొనసాగుతాయన్నారు. వరదలు ఎంత ఉధృతంగా వచ్చిన కరకట్ట తట్టుకునే విధంగా జియో ట్యూబ్స్ నూతన విధానంతో నిర్మాణం జరుగుతుందన్నారు. కాంట్రాక్టర్లు ఇరిగేషన్ ఉన్నతాధికారులు సిబ్బంది కరకట్ట పనులు వీలైనంత త్వరలో మొదలు పెట్టాలన్నారు. కరకట్టకు చుట్టూ ఉన్న గేట్లను కూడా పరిశీలించి వాటిని మరమ్మతులు చేపట్టాలన్నారు.

విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాలి

ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల్లో ఉంటున్న గిరిజన విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా వార్డెన్లు ఉపాధ్యాయులు వారిని కంటికి రెప్పలా కాపాడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. కొద్దిసేపు విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన భోజనం, విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని తీసుకున్నారు.

పల్లె వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

పల్లె దావఖానాల వైద్యం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని మంత్రి సీతక్క ఏఎన్ఎంలను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పల్లె దవాఖానాలను ఆకస్మికంగా పరిశీలించారు. రోగుల రిజిస్టర్‌ను, వారికి అందించే మందులు, రోగులకు ఏర్పాటు చేసిన వసతులు పరిశీలించారు. అనంతరం రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. నిత్యం వారికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ఆయా కార్యక్రమాల్లో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, తహసీల్దార్ బైరి వీర స్వామి, వ్యవసాయాధికారి చేరాలు, పీఏసీఎస్ చైర్మెన్ తోట రమేష్, టెస్కాబ్ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు, సిబ్బంది జగన్నాథం, రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, తాసిల్దార్ వీరస్వామి ములుగు నియోజకవం ఇన్‌చార్జి ఇరుస వడ్ల వెంకన్న, ఏటూర్‌నా గారం, కన్నాయిగూడెం మండలాల అధ్యక్షులు చిటమట రఘు, అప్సర్ పాష, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయ్యోబ్ ఖాన్, ఏపీవో వసంతరావు, డీడీ పోచం, ఏటీడీఓ దేశి రామ్, ఏవో దామోదర స్వామి తదితరులు ఉన్నారు.

ఉపాధి కేంద్రంగా తీర్చిదిద్దుతాం: సీతక్క



బిల్ట్ కర్మాగారం మూతపడి అంధకారంగా మారిన కమలాపురం గ్రామాన్ని ఉపాధి కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండలానికి వచ్చిన సీతక్క, కలెక్టర్, ఐటీడీఏపీఓ, ఎంపీడీఓ, తహసీల్దార్లతో కలిసి కమలాపురం బిల్ట్ కర్మాగారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం బిల్ట్ కర్మగారానికి కేటా యించిన సుమారు 625 ఎకరాల భూ సర్వే జరుగుతుందన్నారు. ఫిన్ క్వెస్టు ఆధీనంలో ఉన్న కర్మాగారం అతి త్వరలోనే ఐటిసి ఆధీనంలోకి వెళుతుందని, కొన్ని ఒప్పందాలు పూర్తికాని నేపథ్యంలో నూతన కర్మాగార నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని వెల్లడించారు. త్వరలోనే కమలాపురంలో నూతన కర్మాగారం ప్రారంభం అవుతుందిని అన్నారు. కర్మాగారం పునర్ నిర్మించి కమలాపురం గ్రామానికి పాత వైభవాన్ని తీసుకురావడంతో పాటు ఈ ప్రాం తంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా మని భరోసా ఇచ్చారు.

నేడు వరంగల్‌లో సీఎం పర్యటన

'గ్రేటర్', 'కుడా' అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించాక మొదటిసారి వరంగల్ నగరానికి రానున్నారు. శుక్రవారం సీఎం పర్యటన ఉండగా శనివారానికి వాయిదా పడింది. నేడు(శనివారం) మధ్యాహ్నం 1.30గంటలకు గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌కు హెలికాప్టర్‌లో చేరుకుంటారు. అనంతరం పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబి షన్‌ను తిలకిస్తారు. అక్కడి నుండి వరంగల్ ఎంజీఎం సెంటర్‌లో నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి 2.10 గంటలకు చేరుకొని పనులను పర్యవేక్షిస్తారు. గుత్తేదారు, సంబంధితాధికారులతో పనులపై చర్చిస్తారు. అక్కడి నుండి హన్మకొండ కలెక్టరేట్‌కు 2.45 గంటలకు చేరుకుంటారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3గంటల నుంచి గ్రేటర్ వరంగల్ ము న్సిపల్ కార్పొరేషన్, కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిస్తారు. సాయం త్రం 5.30 గంటలకు హంటర్‌రోడ్డులో నిర్మించిన మెడికవర్ ఆసుపత్రిని ప్రారంభిస్తారు. అక్కడి నుండి 6.10 గంటలకు హన్మకొండలోని ఆర్ట్స్ అం డ్ సైన్స్ కాలేజీ మైదానానికి చేరుకొని హెలి కాప్టర్‌లో హైదరాబాద్‌కు సీఎం తిరిగి పయణమవుతారు.

విత్తనాలు మొలకెత్తలేదని రైతుల ఆందోళన

నవతెలంగాణ - పర్వతగిరి

విత్తనాలు మొలకెత్తలేదని ఆరోపిస్తూ వర్ధన్నపేట పట్టణం లోని జ్ఞానాంభిక ఫర్టిలైజర్ షాపు ముందు శుక్రవారం బాధిత రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడారు. ఇటీవల తాము సుమాంజలి వరి విత్తనాలు తీసుకెళ్లగా సరైన సమయానికి మొలకలు రాలేదని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ విషయమై వ్యవసాయ అధికారులను సంప్రదించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకుని నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని కోరారు. కాగా, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులకు సర్దిచెప్పారు. అనంతరం సంబంధిత వ్యవసాయ శాఖ జెడీ, జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి నకిలీ విత్తనాలపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.



విత్తన షాపును అధికారుల తనిఖీ

వరంగల్ కలెక్టర్, వరంగల్ జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వర్ధన్నపేటలోని జ్ఞానాంబిక ఎరువులు, జనరల్ మర్చంట్ దుకాణాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ తనిఖీ చేసారు. రాయపర్తి మండలం రైతు కెఎస్ఎం-1638 వరి నాసిరకంగా మొలకెత్తడంపై ఫిర్యాదు చేయగా తదుపరి చర్యల నిమిత్తం స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదే రకం విత్తనాన్ని కొనుగోలు చేసిన అందుబాటులో ఉన్న ఇతర రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంకురోత్పత్తి పరీక్ష నివేదిక అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎడీఏ, సీడ్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



త్యాగనిరతితో సేవలందించాలి

నేషనల్ హెల్త్ మిషన్ డాక్టర్ అనురాధ మేడోజు

నవతెలంగాణ - ములుగు

వైద్యాధికారి రోగులతో త్యాగనిరతితో సేవలందించాలని నేషనల్ హెల్త్ మిషన్ డాక్టర్ మేడోజు అనురాధ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ములుగు జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పీహెచ్‌సీ వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌కు డీఎంహెచ్ఓ అప్పయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై పలు సూచనలిచ్చారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. కోవిడ్ లాంటి అతి క్లిష్టమైన సమయంలో కూడా ప్రజలకు సేవలు అందించనట్టు తెలిపారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. వైద్యాధికారులు సమయపాలన పాటించాలని తెలిపారు. ములుగు జిల్లాలో మాత మరణాల సంఖ్య తగ్గించినందుకు వైద్య సిబ్బందిని అభినందించారు. ఎంఎల్‌హెచ్‌పీల ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం డీఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలుపరిచేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాను ముందు వరసలో ఉంచాలని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి డీఎంహెచ్ఓ చల్లా మధుసూదన్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో జిల్లాలో మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను ప్రగతి పథంలోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవీందర్, డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, డెమో తిరుపతయ్య ములుగు, భూపాలపల్లి జిల్లాల వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలను కలిసిన జర్నలిస్టులు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును శుక్రవారం జర్నలిస్టులు కలిసారు. సిక్స్‌మెన్ కమిటీ, రెండు సొసైటీల స్థలాలు క్లియర్ చేయాలని, సొసైటీల్లో లేని వర్కింగ్ జర్నలిస్టులకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేలు రేపు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయించి, భూకేటాయింపులకు సంబంధించి అధికారులకు ఆదేశాలు జారీ చేసేలా కృషి చేస్తామని హామీనిచ్చినట్టు తలెపారు. ఈ కార్యక్రమంలో సిక్స్ మెన్స్ కమిటీ మెంబర్ బీఆర్ లెనిన్, కో-కన్వీనర్స్ బొక్కదయసాగర్, గడ్డం రాజిరెడ్డి, సుధాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజ్, కోశాధికారి సదయ్య వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నిబంధనలు ఉల్లంఘించొద్దు : డీఈఓ జి పాణిని



నవతెలంగాణ - ములుగు

ప్రయివేటు పాఠశాలలు నిబంధనలు ఉల్లంఘించొద్దని డీఈఓ జి పాణిని తెలిపారు. ములుగు మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు అధ్యక్షతన మండలంలోని ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల కరస్పాండెంట్లతో సమావేశం నిర్వహించారు. డీఈఓ హాజరై మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలలను నిబంధనల మేరకు జీఓ-1,91 అనుసరించి నిర్వహించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్నెస్ ఉన్నవి మాత్రమే నడిపించాలని అన్నారు. పాఠశాల రికగ్నిషన్ కాపీ, ఫీజుల వివరాలు, ఉపాధ్యాయుల విద్యార్హతలు పాఠశాల నోటీసు బోర్డులో ప్రదర్శించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల నేమ్ బోర్డులో రికగ్నిషన్ కాపీలో ఉన్న పేరు మినహా ఈ టెక్నో, ఐఐటీ, ఇంటర్నేషనల్, డిజీ, ఒలంపియాడ్, సీబీఎస్‌ఈ లాంటి పదాలు ప్రదర్శించొద్దని అన్నారు. పాఠశాల ఆవరణలో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్ అమ్మకూడదని అన్నారు. నిబంధ నలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని అన్నారు. జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు తరచూ పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో ములుగు మండలంలోని ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలం ఆపాలి

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్రంలో బొగ్గు గనుల వేలం వెంటనే ఆపివేయాలని సింగరేణి సంస్థను సంరక్షించుకోవాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పస్రా సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా తుమ్మల వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి రాగానే బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా బొగ్గు గల వేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ఒకపక్క బొగ్గు గనులని ప్రయివేటీకరించమని పేర్కొంటు హైదరాబాద్ కేంద్రంగా వేలం నిర్వహించడం దారుణమన్నారు. రాష్ట్రంలో సింగరేణి మీద 40 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు పరోక్షంగా ఇంకో 40వేల మందికి ఉపాధి దొరుకుతున్నది ఇలాంటి సింగరేణి కాపాడుకోవాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో బొగ్గు నీ ప్రభుత్వం విద్యుత్తు ఉత్పత్తికి ఉపయోగించుకుంటున్నదని, గత ప్రభుత్వం మూడు బొగ్గు గనులను ప్రయివేట్ కంపెనీలకు ఇస్తే హైదరాబాదులో జరిగిన బొగ్గు వేలంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారని అన్నారు. ఇది పరోక్షంగా ప్రైవేటీకరణకు మద్దతు తెలపడమేనని అన్నారు. వెంటనే సింగరేణి బొగ్గు వేలాన్ని నిలిపివేయాలని సింగరేణికే బొగ్గు గనులు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, కడారి నాగరాజు, అంబాల మురళి, యానాల ధర్మారెడ్డి, పల్లపురాజు, బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను మోసగిస్తున్న 'ఏకశిలా'

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా సీబీఎస్‌ఈ పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్న ఏకశిలా డిజి స్కూల్‌ను మూసివేయాలని అఖిల భారత స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్బి) వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్ డిమాండ్ చేశారు. శుక్రవారం శివనగర్ లోని ఆ పాఠశాల ముందు ఏఐఎస్బి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఏకశిలా స్కూల్ ఒక్క దానికి మాత్రమే అనుమతి తీసుకుని విద్యార్థులను వారి తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తూ ఏకశిలా యాజమాన్యం రెండు ఏకశిలా పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు. ఆధారాలతో ఖిలావరంగల్ ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని ఆరోపించారు. వరంగల్ డీఈవో స్పందించి ఏకశిలా స్కూల్ ని సీజ్ చేసి, సహకరిస్తున్న ఎంఈఓపై చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే బోర్డు దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ప్రవీణ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ కార్మికులకు కొత్త పెన్షన్, బకాయిలు వెంటనే చెల్లించాలి

- జీఎంకు సింగరేణి రిటైర్డ్ కార్మికుల వినతి

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణిలో పనిచేసి 11వ వెజ్ బోర్డులో దిగిపోయిన రిటైర్డ్ కార్మికులకు 11వ వేజ్‌బోర్డు కొత్త బేసిక్ ప్రకారంగా పెన్షన్ రివైజ్ చేయాలని, పెండింగ్ ఎరియర్స్ చెల్లించాలని కోరుతూ శుక్రవారం సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి ఏరియా అధ్యక్షులు గుండేటి సమ్మయ్య ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ రివైజ్డ్ పెన్షన్ కోసం 11వ వేజ్‌బోర్డులో దిగిపోయిన కార్మికులందరూ వారు దిగిపోయిన గనులు, డిపార్ట్మెంట్‌లలో దరఖాస్తు చేసుకోవాలని మూడు నెలల క్రితం సింగరేణి యాజమాన్యం నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి కార్మికులు



సుదూర ప్రాంతాల నుండి భార్యలతో సహా వచ్చి అప్లికేషన్లు పెట్టుకొని మూడు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు అతీగతి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే యాజమాన్యం చొరవ తీసుకొని కొత్తబేసిక్ ప్రకారం మూడు నెలల పెన్షన్, గడిచిపోయిన నెలల పెన్షన్ ఏరియర్స్ ఇవ్వాలని, కొత్త పెన్షన్ ఆర్డర్స్ కార్మికులకు అందరికీ అందజేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ నాయకులు గిట్ల రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి, కొండపాక సాంబయ్య కార్యదర్శి ,కొలిపాక నర్సింగరావు గౌరవ సలహాదారుడు, నలువాల రాజయ్య, పోసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

బ్యాంకర్లు నిర్దేశించిన రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు ప్రాధాన్యతారంగాలకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. 2023-24 ఆర్థిక సవత్సరంలో జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 2024-05లో రూ.2223.41 కోట్లు రుణ మంజూరుకు కమిటీ ఆమోదించిందని తెలిపారు. ఈసందర్భంగా 12రంగాలకు రూ.1991.55 కోట్లు రుణాలు మంజూరు లక్ష్యం కాగా రూ.1453.32 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లుతెలిపారు. పీఎంఈజిపి లక్ష్యం 75 యూనిట్లకు రూ.243.74 కోట్లు లక్ష్యం కాగా 26 యూనిట్లు మంజూరు 96.31 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 35354 మందికి 209.94 కోట్లు ముద్ర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించున్న లక్ష్యం మేరకు వ్యవసాయ, చేపలు పెంపకానికి, పామాయిల్ సాగు, స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు, మహిళ స్వయం సహాయక సంఘాలు ద్వారా మహిళల ఆర్థికాభివద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, అట్టి ప్రాధాన్యత ను గుర్తించి మహిళా సంఘాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎస్‌హెచ్‌జి మహిళా సంఘాలకు రుణాలు మంజూరుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. వీధి వ్యాపారులకు మొదటి విడతగా మంజూరు చేసిన 10, 20 వేలు చెల్లించిన 186 మందికి వక్కొక్కరికి 50 వేలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాను నీతి ఆయోగ్ యాస్పిరేషనల్ జిల్లాగా ప్రకటించిందని, అట్టి యాస్పి రేషన్ జిల్లాలో 50 కామన్ సర్వీస్‌సెంటర్స్ ఏర్పాటు లక్ష్యం కాగా 40 ఏర్పాటు చేశారని, మిగిలిన 10 ఏర్పాటు చేయాలని సూచించారు. కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటుకు 1.20 కోట్లు సబ్సిడీ మంజూరు చేసి నట్లు తెలిపారు. రేగొండలో బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అం దచేయాలని ఎల్డిఎంకు సూచించారు. జిల్లాలో చేపలు, డ్రాగేన్ పండ్ల తోట లు, గొర్రెలు పెంపకానికి. మంచి అవకాశాలు న్నాయని బ్యాంకర్లు ఇట్టి యూనిట్స్ ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎల్డిఎం తిరుపతి, ఆర్బిఐ నోడల్ అధికారి ఆలీబాబా, నాబార్డు ఈజిఎం రవి, డిఆర్డిఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, మత్స్యశాఖ అధికారి అవినాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలో ప్రధాన్ ఆసుపత్రి ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కొంపెల్లి గ్రామానికి చెందిన వంగ వెంకటమ్మ ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని ఎండి ఎమర్జెన్సీ డాక్టర్ ప్రధాన్, ఎముకల డాక్టర్ లింగమూర్తిలు సుమారు 350మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రూ.2 లక్షల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రధాన్ హాస్పిటల్ వ్యవస్థాపకులు తవుటం ప్రభాకర్, వంగ కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

జూలై 7న కవాత్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మహదేవపూర్

ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు జూలై 7న నిర్వహించనున్న మాదిగల కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ పిలుపునిచ్చా రు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏళ్లు అవుతున్న సందర్భంగా మాదిగ, మాదిగ ఉపకులా లు అన్ని గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పి మండల కన్వీనర్ తుడిచెర్ల దుర్గయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ పాల్గొన్నారు.

ఘనంగా పీవీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం నిర్వహించిన భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ.నరసింహారావు 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్, ఎం.నర్సయ్యలు మాట్లాడుతూ దేశం రాజకీయ అస్థిరత్వంలో ఉన్నప్పుడు స్థిరమైన పాలన అందించిన గొప్ప వ్యక్తిని దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన వ్యక్తిని ఒక రాజకీయ నాయకుడు గానే కాకుండా గొప్ప సృజనాత్మక కారుడని బహుభాషా కోవిదుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, వేముల రమేష్ డాక్టర్ పి.రాజు, డాక్టర్ ఇ.మాధవి, ఎస్.రవీందర్, రమేష్, రాజేంద ర్, డాక్టర్ టి.రజిత, వంగపల్లి పరశురాములు, మున్నయ్య, శివ, ఇమ్రాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.రమేష్, సరిత,సమ్మయ్య, సదాశివ్, సదా నందం, పోచయ్య రమాదేవి, శైలజ, రాజయ్య, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

30న ఉచిత న్యూరోవైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

ఈనెల 30న ఆదివారం మండలంలోని సూరారం డాక్టర్ బిఆర్.చారి బెస్ట్ మెడ్‌క్లినిక్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత న్యూరో వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు. న్యూరో సర్జన్ డాక్టర్ ప్రవీణ్ అంకతి ఎంసీహెచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత న్యూరోవైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు సెల్ నెంబర్ 9014104631లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

రైతుబంధు విధివిధానాలపై ప్రత్యేక సమావేశం

మహదేవపూర్ : మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జూలై 2న మంగళవారం రైతుబంధు విధివిధానాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి సీఈవో రాజబాబు శుక్రవారం పేర్కొన్నారు.

సింగరేణి బొగ్గుబ్లాకులను వేలం వేయవద్దు

- బొగ్గు బ్లాకులను బేషరతుగా సింగరేణి కే అప్పగించాలి
- కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో భారీ ధర్నా, రాస్తారోకో



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సింగరేణి బొగ్గు బ్లాకుల వేలాన్ని నిలిపివేయాలని, తెలంగాణ లోని బొగ్గుబ్లాక్‌లను బేషరతుగా సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద 300 మందితో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, ఆత్కూరి శ్రీకాంత్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కారు దేశవ్యాప్తంగా 67 బొగ్గు బ్లాకులను వేలంపాట ద్వారా కార్పొరేట్ శక్తులకు అప్పగించడం కోసమే వేలంపాటలు నిర్వహిస్తున్న దని, అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలోని మందమర్రి ఏరియాలో ఉన్న శ్రావణ్‌పల్లి బొగ్గుబ్లాక్‌ను కార్పొరేట్ శక్తులకు ఇవ్వడానికి వేలం వేసిందని, అట్టి వేలంపాటను వెంటనే నిలుపుదల చేసి బేషరతుగా సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు బందు సాయిలు మాట్లాడుతూ తెలంగాణకు చెందిన ప్రస్తుత కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్‌రెడ్డి గతంలో సింగరేణి రక్షణ కోసం అనేకదఫాలుగా సింగరేణి ప్రాంతంలో పాదయాత్రలు చేసి కార్మికుల ఇన్కమ్ టాక్స్‌రద్దు, మారుపేర్ల క్రమబద్ధీకరణ, సొంతింటి కల, కాంట్రాక్ట్ కార్మికుల పర్మనెంట్ చేస్తామని వాగ్దానాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు బొగ్గు శాఖకు కేంద్ర మంత్రి అయ్యాక సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ శక్తులను బలపరచడం కోసమే కంకణం కట్టుకొని బొగ్గుబ్లాక్‌ల వేలాన్ని ముందుకు తెచ్చారని దుయ్యబట్టారు. సింగరేణి మీద ఆధారపడి అనేక కుటుంబాలు బతుకుతున్నాయని, బొగ్గు బ్లాకులను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వటం వలన కార్మికుల సంఖ్య కుదించబడుతుందని, కార్మికుల మీద ఆధార పడ్డటువంటి ప్రజల జీవనాధారం దెబ్బతింటుందని, అంతే కాకుండా సింగరేణి మనగడకే ప్రమాదమని ఆవేదన వ్యక్తం చేశారు.

సింగరేణి పరిరక్షణకు బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలను కలిపి మోడీ సర్కారు ప్రభుత్వ మీద సమరశీల పోరాటాలు నిర్వహిద్దామని, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, యువజన సంఘాలు, మేధావులు, మహిళలు, సకల జనులు మోడీ ప్రభుత్వ విధానాల్ని బొగ్గురంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుమ్మరి రాజు,ఆకుదారి రమేష్, నూనెటి నరేష్, ఆతుకూరి శ్రీధర్, సిహెచ్.రవికుమార్, ప్రభాకర్,బాపు, సాంబయ్య, ప్రభాకర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వంగాల లక్ష్మి, ఎన్‌పిఆర్‌డి నాయకులు గడప శేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆరెపల్లె ఎం పి పి ఎస్, ఇస్సిపేటలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అమ్మఆదర్శపాఠశాల కార్యక్రమంలో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు.పనుల పురోగతిపై పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలకను గుణంగా పనుల్లో జాప్యం జరుగకుండా త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాలు, విద్యా విషయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట తహశీల్దార్ సునీత,ఇంచార్జి ఎంపిడిఓ హుస్సేన్, ఎంపిఓ వీరస్వామి, ఏపిఎం రవివర్మ, ఏపీఓ రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లు ఉన్నారు.

పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి : ఎస్పీ కిరణ్‌ఖరే

- కాళేశ్వరం పోలీసుస్టేషన్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసారు. పిఎస్ లోని రికార్డులను పరిశీలించారు. కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డితో కలిసి పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వ్యక్తులతో మర్యాద పూర్వకంగా మెలగాలని ఎస్పీ సూచించారు. అనంతరం కాళేశ్వరం పిఎస్ పరిధిలోని ఇసుక క్వారీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మీడియాలో వస్తున్న వరుస కథనాల నేపథ్యంలో ఇసుక క్వారీలను పరిశీలించారు. కంటైనర్‌లోని టీజీఎండీసీ రికార్డులను పరిశీలించారు. క్వారీ నిర్వాహకులు, లారీ డ్రైవర్లకు తగు సూచనలు చేసారు. క్వారీలలో అదనపు బకెట్, జీరో దందా చేస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ వెంట కాళేశ్వరం, మహదేవపూర్ ఎస్సైలు చక్రపాణి, పవన్‌కుమార్ తదితరులుఉన్నారు.



బొగ్గుబ్లాకుల వేలాన్ని నిలిపి వేయాలి : సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దేశవ్యాప్త బొగ్గు బ్లాకుల వేలం అనే దుర్మార్గమైన నిర్ణయాన్ని వెంటనే నిలుపుదల చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రియాజ్ అహ్మద్, కో కన్వీనర్ కృష్ణ, ఏఐఎఫ్టీయు నాయకులు పోషమల్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బొగ్గుబ్లాక్‌లను, సింగరేణి ఆధ్వర్యంలో ఎన్నో పరిశోధనలు చేసి దాదాపు రూ.1200కోట్లకు పైగా ఖర్చు చేసి నూతనంగా కనుగొన్నటువంటి ఆరు బొగ్గు బ్లాకులను కార్పొరేట్ శక్తులకు, అంబానీకు కట్టబెట్టే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని వెంటనే కుట్రను నిలిపివేయాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను శక్తులకు కట్టబెట్టిన కేంద్ర ప్రభుత్వం, బొగ్గుబ్లాకులను కూడా కట్టబెట్టి దేశ సంపదను నిర్వీర్యం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ళలో మోడీ ప్రభుత్వం పాలన సాగిన రీతిగానే, మరలా కొనసాగుతున్నదని మండిపడ్డారు. తెలంగాణకు వెన్నుముకలాంటి సింగరేణి పరిశ్రమను కాపాడుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఉంది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక నష్టాలు వస్తున్నాయనే నెపంతో కొత్త భూగర్భ గనులకు కోలిండియాలో ఒక్క బొగ్గు బాయికి కూడా అనుమతి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ నిరంకుశత్వ పాలనకు కార్మిక చట్టాలు అడ్డంకిగా ఉన్నందున 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి అందులో కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా చట్టాలను మార్చి పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అనంతరం ఒక ప్రయోగంగా తెలంగాణలోని సింగరేణికి రావలసిన బొగ్గు బ్లాకులు సత్తుపల్లి, శ్రావణపల్లి, కోయగూడెం, కళ్యాణ ఖనీ బ్లాకులను వేలం పాట ద్వారా ప్రైవేట్ శక్తులకు అప్పగించడం జరిగింది. దీనిని కార్మికులంతా తిరగబడి పోరాటం చేసిన నేపథ్యంలో ప్రస్తుతం తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. కోల్ ఇండియా వ్యాప్తంగా గతంలో మొత్తం 255 భూగర్భ గనులు, 175 ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నప్పటికీ మోడీ ప్రభుత్వం వచ్చాక భూగర్భ గనులు గణనీయంగా తగ్గించడమే కాకుండా ఓపెన్ కాస్ట్ గ నులను అనుమతి ఇవ్వడంతో కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గిందని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వ విధానాలను అడ్డుకోవలసిన బాధ్యత కార్మికసంఘాలపై ,మేధావులు ,ప్రజాసంఘాలపై , ప్రజలపై ఆధారపడి ఉందని, కార్మిక వర్గం, కార్మిక సంఘాలు ,రాజకీయ పార్టీలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని, బొగ్గు పరిశ్రమల వేలం పాటను రద్దు చేసేంతవరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జక్కుల నారాయణ, నీరటి రాజన్న, నరేష్, దేవి సత్యం, మల్లేష్, జనార్ధన్, ప్రసాదరెడ్డి,అలీ, పి.నరసయ్య, రాళ్లబండి బాపు,వేరేటి శ్రీధర్, పి.చంద్రశేఖర్, శంకర్, వెంకన్న, మధుకర్, ప్రశాంత్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సహచట్టం మండల కన్వీనర్‌గా రాజకుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ భూపాలపల్లి అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్ ఆదేశాల మేరకు మహముత్తారం మండల కన్వీనర్ యమన్ పల్లి గ్రామానికి చెందిన కాసర్ల రాజ్ కుమార్, సభ్యులుగా ఇదే గ్రామానికి చెందిన రత్నం జనార్దన్, సింగపల్లి గ్రామానికి చెందిన కంతి మహేష్ ను శుక్రవారం నియామకం చేసినట్లుగా కాటారం డివిజన్ ఆర్టీఐ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన రాజ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడారు,గ్రామ స్థాయిలో అవినీతి అక్రమాలకు తావులేకుండా అడ్డుకట్ట వేసేందుకు లంచగొండి అధికారులకు, ప్రశ్నించే, గొంతుకనై, పనిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఎన్నిక చేసిన కాటారం డివిజన్ కన్వీనంర్‌కుమార్, జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్హర్ మండలకార్యదర్శి బండి సుధాకర్ పాల్గొన్నారు.



చెక్ డ్యాంతో పొలాలకు ప్రమాదం ?

కరకట్ట నిర్మించని గుత్తేదారు - ఆందోళనలో బాధిత రైతులు




నవతెలంగాణ-మల్హర్‌రావు

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గుత్తేదారుల జేబులు నింపడానికి మానేరు, వాగులపై నిర్మాణం చేపట్టిన చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలతో రైతులకు లాభం దేవుడెరుగు కానీ వరదముంపునకు గురైనష్టాలు మాత్రం జరుగుతున్న పరిస్థితి. ఫలితంగా గుత్తేదారుల జేబులు మాత్రం నిండాయి.ఇందుకు నిదర్శనమే మండలంలోని మల్లారంలో మానేరుపై కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ ముంపునకు భారీగా వరద రావడంతో వందలాది ఎకరాల భూములు కోతకు గురయ్యాయి. అలాగే చిన్నతూండ్ల గ్రామంలో అరెవాగుపై నిర్మాణం చేపట్టిన చెక్‌డ్యామ్ వలన తమ భూములు కోతకు గురవుతున్నాయని రైతులు మిరియ్యాల రవీందర్‌రావు, మిర్యాలరవి, ఆవిర్నేని అచ్యుత్‌రావు, పులిగంటి బొందయ్య, పులిగంటి బాపు, జంగ చిన్నమల్లమ్మ, ధన్నపునేని రాజేశ్వర్రావులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చెక్‌డ్యామ్ నిర్మాణంతో లాభంకన్నా భవిష్యత్‌లో తమ పొలాలకు తీరని నష్టం జరుగుతుందని,చెక్ డ్యామ్ నిర్మాణం ఆపాలని అడ్డుకుంటే గుత్తేదారు రైతులకు ఇబ్బంది జరగకుండా కరకట్ట నిర్మాణం చేపడతానని మాయ మాటలు చెప్పి అసంపూర్తిగా చెక్ డ్యామ్ నిర్మాణం పూసి చేసినట్లు రైతులు ఆరోపించారు. చెక్ డ్యామ్ వల్ల గత ఏడాది ఉదతమైన వరదతో పొలాల మీదగా వరద పోయి పొలాల్లో ఇసుక మేటలు వేశాయని దీంతో లక్షలు ఖర్చు చేసి భూములను సాగులోకి తీసుకొని వచ్చామని రైతులు తెలిపారు. నామమాత్రంగా మట్టిపోసిన తేలికపాటి వరదకు కొట్టపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదిలో వర్షాలు కురిస్తే వరదలతో తమ భూములు కోతకు గురైయ్యే ప్రమాదం పొంచి ఉందంటున్నారు. సంబంధించిన ఇరిగేషన్ అధికారులు, గుత్తేదారుకు ఎన్నిసార్లు చెప్పిన పెడచెవిన పెట్టి ఏవరు పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కరకట్ట నిర్మాణం చేపట్టేలా చూడాలని బాధిత రైతులు కోరుతున్నారు.

పెద్దంపేటలో కొనసాగిన వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్



దోమల వ్యాప్తి నివారణకు ఫ్రై డే, డ్రై డే కార్యక్రమాలు గృహాల్లో దోమల మందు స్ప్రేను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి వైద్యాధికారి డాక్టర్ పూనెం రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించి ఉచిత ఆరోగ్య అవగాహన వైద్య శిబిరాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్ సత్యనారాయణ ఏఎన్ఎం బ్యూలా, శ్రీలత, గ్రామ కార్యదర్శి బల్ల సృజన్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహదేవపూర్‌లో 202 -25 విద్యా సంవత్సరానికి అతిథి (గెస్ట్) అధ్యాపకుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ శుక్రవారం తెలిపారు. కళాశాలలో సబ్జెక్టుల వారిగా ఖాళీగా రాజనీతి శాస్త్రం, కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్ సబ్జెక్టుల్లో పీజీ 55శాతం మార్కులు కలిగి ఉండాలని ఒకవేళ ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు పీజీలో కనీసం 50 శాతం మార్కులు పొంది ఉండాన్నారు. నెట్/ సెట్/ స్లెట్/ పీహెచ్‌డి పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఒకవేళ వారు లేనియెడల పీజీ, బీఎడ్ పూర్తి చేసిన వారికి అవకాశం ఉంటుందన్నారు. సంబంధితసబ్జెక్టులోఅనుభవం ఉన్నవారికి వెయిటేజ్ ఇవ్వబడుతుందని వివరించారు. అర్హత, అనుభవం ఉన్నవారు తమ తమ దరఖాస్తులను జూలై 2 లోపు కళాశాల పనివేళల్లో రెండు సెట్ల జిరాక్స్ కాపీలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహదేవపూర్ నందు సమర్పించాలని కళాశాల ప్రిన్సిపల్ కోరారు.

ముమ్మరంగా పోలీసుల వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మహదేవపూర్ మండలంలోని కాలేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చక్రపాణి మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ అనునది బాధితులకు మాత్రమే వర్తిస్తుందని అసాంఘిక శక్తులు, మద్యం తాగి బండి నడిపే వాళ్ళు , బహిరంగంగా మద్యం సేవించే వాళ్ళు, గంజాయి గుడుంబా కు అలవాటు పడిన వాళ్ళు, మహిళలపై, చిన్నపిల్లలపై దౌర్జన్యం చేసే వాళ్లపై, ఇంకా రాత్రి సమయాన రోడ్లపై తిరిగే వాళ్లపై, ర్యాశ్ డ్రైవింగ్ చేసే వాళ్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేని ఒక కారు, 14 బైకులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మైనర్లకు బండి ఇచ్చి నడిపిస్తే వాళ్ళ తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్ సిఆర్పిఎఫ్ సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ప్రజావాణి

నవతెలంగాణ-మల్హర్‌రావు/ చిట్యాల/టేకుమట్ల/మహదేవపూర్

జిల్లాలోని అన్ని మండలాల్లోని తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించినట్లుగా తహశీల్దార్‌లు రవికుమార్, ఖాజా మొహీనుద్దీన్, విజయలక్ష్మి,ప్రహ్లాదరాథోడ్‌లు శుక్రవారం వేరువేరుగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా తహశీల్దార్‌లు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు పలు సమస్యలపై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఉదయం 10.30నిల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించే ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కేయూలో ఫ్యాన్ విరిగిపడి విద్యార్థినికి గాయాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా




కాకతీయ యూనివర్సిటీలో శుక్రవారం రాత్రి రాణిరుద్రమదేవి హాస్టల్లో సంధ్య అనే పీజీవిద్యార్థిపై ఫ్యాను విరిగిపడడం విద్యార్థులందరూ ఆందోళన చెందారు. వెంటనే 108 కి కాల్ చేసి అంబులెన్స్ తీసుకొని హాస్పటల్ కురలించారు. విద్యార్థి తలకు తీవ్రంగా గాయమై 10కుట్లు పడ్డాయని వైద్యులు తెలిపారు. రోజు రోజుకు యూనివ ర్సిటీలో అనేక సమస్యలు ఎక్కువవుతున్నాయని కేయూ హాస్టల్ డైరెక్టర్‌ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాకతీయ యూ నివర్సిటీ కార్యదర్శి స్టాలిన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ యూని వర్సిటీలో అనేక సమస్యలు విద్యార్థులు గురవుతున్నారన్నారు.

పోతన హాస్టల్లో జరిగిన సంఘటన గురించి హాస్టల్ డైరెక్టర్‌తో కాసేపు మాట్లాడారు. ఆ విద్యార్థిని వాళ్ళ ఇంటికి పంపించేశారని హాస్టల్ డైరెక్టర్ తెలిపారు. విద్యార్థికైనా ఖర్చును మొత్తం యూనివర్సిటీ భరిస్తుందని తెలిపారు.

ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం: ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు మండలంలోని ఆలేరు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆరే కష- పద్మ దంపతుల కుమార్తె వర్షిత పుష్పాలంరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కార్యకర్త అయినా ఏ సమయంలోనైనా ఏ ఆపద వచ్చిన నా దగ్గరకు వచ్చి చెప్పినట్లయితే వారి సమస్యలను తక్షణమే పరిశీలించే విధంగా కషి చేస్తానన్నారు కాంగ్రెస్ పార్టీ అభివద్ధి కోసం కషి చేసిన ప్రతి కార్యకర్త అన్ని రంగాలు అభివద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నాయని సత్యపాల్ రెడ్డి, ఎంపీటీసీ షైనాజ్ నజీమ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కాలేరు మల్లేశం, గూడూరు మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, యుగేందర్. వీరన్న, లక్ష్మీనారాయణ, నరసయ్య, వీరయ్య, నరేష్ మండల, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

దశాబ్ది డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డీసీసీబీ తొర్రూరు మేనేజర్ బోళ్ళ రమ్యశ్రీ

నవతెలంగాణ-తొర్రూరురూరల్



తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ తొర్రూరు బ్యాంకు మేనేజర్ బోళ్ళ రమ్యశ్రీ తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సహకార కేంద్ర బ్యాంకు 'దశాబ్ది డిపాజిట్ పథకం' పేరుతో నూతన డిపాజిట్ పథకాన్ని ప్రారంభించిందన్నారు. బ్యాంకులో డిపాజిట్ చేసిన డబ్బులకు అత్యధిక వడ్డీ రేటు 8.10 శాతంతో 365 రోజులకు బ్యాంకు ఖాతాదారునికి చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా ఖాతాదారులు రూ.5 లక్షల వరకు మాత్రమే డిపాజిట్ చేసుకునే సౌకర్యం ఉంటుందన్నారు. ఈ అవకాశం సెప్టెంబర్ 1, 2024 వరకు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. నెల వారితో పాటుగా, మూడు నెలలకొకసారి వడ్డీ చెల్లింపు చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం 9701361887 మొబైల్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

గుడిబోయిన భిక్షానికి విప్లవ జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం



సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బాలాజీపేట గ్రామ కమిటీ సీనియర్ నాయకులు గుడిబోయిన భిక్షం అనారోగ్య కారణాలతో మతి చెందారు. భిక్షం మతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. భిక్షం భౌతిక కాయం పై అరుణ పథకాన్ని కప్పి విప్లవ నివాళు లర్పించింది. అంతిమ యాత్ర అనంతరం ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..బాల్య దశ నుండే సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజకీయాలను పుణికిపుచ్చుకున్న భిక్షం అనేక శత్రు దాడులను, పోలీస్ నిర్బంధాలను తప్పుడు కేసులను, జైలు జీవితం అనుభవించి గ్రామ నాయకుడుగా నికార్సైన కార్యకర్తగా నిజాయితీగా పనిచేశాడని కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు యాకన్న, ఎర్రమళ్ళ శ్రీనివాస్, సింగన బోయిన సునీత, నిమ్మరబోయిన మల్లేశం, కొత్త రాందాస్, ఎరమళ్ళ పెద వెంకన్న, చిన్న వెంకన్న, ఏర్ని వెంకటేష్, నిమ్మరబోయిన సహదేవ్, వారి కుమారులు గుడిబోయిన రమేష్, వెంకన్న, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ కార్యకమ్రాన్ని ప్రభుత్వం తక్షణమే చేపట్టాలి

నవతెలంగాణ- నెల్లికుదురు



ముదిరాజుల అభివృద్ధి కోసం చేప పిల్లలకు టెండర్ పిలిచి చెరువులలో, కుంటలలో చేప పిల్లలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని తక్షణమే ప్రభుత్వం చేపట్టాలని రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తెలంగాణ మెపా రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్, ముదిరాజ్ అండ్ ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ ల ఆదేశాల మేరకు శుక్రవారం మె పా రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల జీవన వృత్తి జీవనాధారం చెరువులు కుంటలు కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర మెపా కమిటీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.

పాఠశాలను సందర్శించిన డీఈవో

నవతెలంగాణ-చిన్నగూడూరు

చిన్న గూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం డీఈవో రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం వివిధ రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో నరసింహులపేట ఎంఈఓ జి.రాము, హెడ్మాస్టర్ రవికుమార్, రహమాన్, సతీష్ రెడ్డి, నాగేశ్వరరావు, నాగేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బాలికల వసతి గృహం వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

డీడీకి ఫిర్యాదు

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని గిరిజల బాలికల పరిస్థితి గృహం వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా. తెలంగాణ బహుజన విద్యార్థి సమైక్య టీబీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.భూక్య సురేష్ నాయక్, నవతెలంగాణ విద్యార్థి సంఘం ఎస్ టీవీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బానోత్ రామన్ననాయక్‌లు మాట్లాడుతూ.పేద మధ్యతరగతి గిరిజన విద్యార్థులు హాస్టల్‌లో ఉండివిద్యను అభ్యసించడానికి వసతి గృహానికి వస్తే గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, మెనూ ప్రకారం భోజనం అందచేయడం లేదని. విద్యార్థులను ఇష్టం వచ్చినట్లు తిడుతూ విద్యార్థులను హేళన చేస్తూ వ్యవహరిస్తున్నారని, వసతి గృహంలో రాత్రి వేళల్లో విద్యార్థులకు సరైన ఫ్యాన్లు, కరెంటు బల్బులు ఏర్పాటు చేయకుండా విద్యార్థులు చీకట్లోనే మగ్గుతున్నారని ఆరోపించారు. గత విద్యా సంవత్సరం వసతి గృహంలో విద్యార్థులు లేకున్నా కూడా వందలాదిమంది విద్యార్థుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేసి లక్షలాది రూపాయలను డ్రా చేసుకున్నారని, వసతి గృహంలో ఉన్న రిజిస్టర్ లో నమోదైన పేర్లకు విద్యార్థులను చదువుతున్న పాఠశాల రిజిస్టర్లో నమోదైన పేర్లకు చాలా తేడాలు ఉన్నాయని, తక్షణమే వాటిపై విచారణ జరిపించాలని గత సంవత్సరం 2023.2024 ఎస్‌టీఓ ద్వారా చెల్లించిన బిల్లులపై ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెనూ సరిగా అందచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గిరిజన బాలికల వసతిగృహం వార్డెన్ పై విచారణ జరిపించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక లైవ్. రాష్ట్ర కార్యదర్శి బానోత్ మోహన్ నాయక్, ఎల్ఎస్ఎఫ్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి జాటోత్ విజయకుమార్‌లు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం మాజీ మంత్రి ఎరబ్రెల్లి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మేకల సందీప్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు చనిపోగా వారి కుటుంబానికి మేకల మంగమ్మ కు రూ.రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు ఈసందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి మంగళపెల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కోట్యాతండా గ్రామ పంచాయితీ పరిధిలోని జాల్ తండాకు చెందిన మాలోతు గణేష్, సేల దంపతులకు చెందిన పూరి ఇల్లు ఇటీవల షార్ట సర్క్యూట్ తో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.10లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధిత కటుంబం తెలిపింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. పూర్తిగా కాలిపోయిన ఇంటిని పరిశీలించి, ప్రమాదంలో అన్ని కోల్పోవడం బాధకరమని, వస్తు రూపంలో నష్టం జరిగినా మనుషులకు ఎలాంటి హాని జరగకపోవడం మంచిదన్నారు. కట్టుబట్టలతో మిగిలిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అయన వెంట మాజీ జడ్పీటిసి బాల్ని మాణిక్యం, బీఆర్ఎస్ నాయకులు మాజీసర్పంచ్ కొండూరి వెంకన్న, దిగజర్ల ముఖేష్, సోమన్న, తేజావత్ బాలాజీ నాయక్, నాయకులు, తండావాసులు తదితరులున్నారు.

పెద్దవంగరలో గుప్పుమంటున్న గుడుంబా..!



తెల్లవారుజామున నుంచే.. అర్ధరాత్రి వరకు..

మండలంలో జాడ లేని ఎక్సైజ్ దాడులు..

నవతెలంగాణ-పెద్దవంగర:

పచ్చని పల్లెల్లో నాటు సారా ఏరులై పారుతుంది. గుడుంబా అమ్మకాలు మ ద్యం అమ్మకానికి ధీటుగా సాగుతున్నాయి. మం డలంలో కిరాణ దుకాణం ముసుగులో గుడుంబా విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పో యారని చర్చిం చుకు ంటున్నారు. దీనికి తోడు గుడుంబాను అరిక ట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు అటువైపుగా కన్నెత్తి చూడకుండా, మామూళ్ల మత్తులో చోద్యం చూస్తున్నారు. గుడుంబాకు బానిసలై పేద, మధ్యతరగతి కుటుంబాలు చిన్నభిన్నమవుతున్నాయి. మండలంలో ఎనీ టైం గుడుంబా అందుబాటులో ఉండడంతో తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు మండలంలో గుడుంబా విక్రయాలు జోరుగా కొనసాగుతుంది. గుడుంబా బాబులు అనునిత్యం గుడుంబా సేవించి, గ్రామాల్లో గొడవలకు దిగుతున్నారు. రోజువారీ కూలీలు పనులకు వెళ్లకుండా, ఫుల్ గా తాగి వీధుల వెంట నానా హంగామా చేస్తున్నారు. దీంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇటీవల మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం కాలనీ వద్ద ఓ వ్యక్తి పై జరిగిన దాడి తో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

పల్లెల్లో విచ్చలవిడిగా..

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ అనంతరం వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం గుడుంబాపై ఉక్కుపాదం మోపింది. గుడుంబా తయారీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటుగా వ్యాపారులు, తయారీదారులపై ఎక్సైజ్‌శాఖ పీడీయాక్ట్ నమోదు చేసింది. దీంతో మండలంలో గుడుంబా పూర్తిగా తయారీ బంద్ అయింది. మళ్లీ గత కొంతకాలంగా గ్రామాల్లో గుడుంబా గుప్పుమంటుంది.

గుడుంబాను అరికట్టాలి..

గ్రామాల్లో ఏరులై పారుతున్న గుడుంబాను అరికట్టాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో గుడుంబా తయారీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామాల్లో పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతూ.. గుడుంబా నియంత్రణకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి పోలీస్ అధికారి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి: ఎస్పీ

పోలీస్ అధికారులు, సిబ్బందికి

దశల వారిగా ముగిసిన శిక్షణా తరగతులు

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశవ్యాప్తంగా జూలై 1 నుంచి అమలు కానున్న నూతన చట్టాలపై పోలీసులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రం టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరన్స్ హాల్ నందు శుక్రవారం నూతన చట్టాల గురించి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ ఐపిఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి మరియు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రతి సబ్ డివిజన్లోని అధికారులు మరియు సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు.కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎస్ఎస్),భారతీయ సాక్ష్యా అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని,కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు.అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు.అరెస్ట్,వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు, తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు. భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ,అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు.నూతన చట్టాల ద్వారా కేసుల



దర్యాప్తు,విధి విధానాలు,విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని,ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు.అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన డీసీఆర్బీ డిఎస్పీ గంద్రతి మోహన్ మరియు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు తిరుపతి రావు, సీఐ దోర్నకల్ ఉపేందర్, ఎస్. ఐ రమాదేవిలు శిక్షణనిచ్చారు.

కురవి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్ లో ఎంట్రి చేసి ఫిర్యాదు దారులకు రిసిప్ట్ ఇవ్వాలని, వచ్చిన ఫిర్యాదుల పై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కురవి పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

వృధాగా పోతున్న అమ్మాపురం పెద్ద చెరువు నీరు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



వర్షాల కోసం రైతు ఎదురుచూస్తూ ఉంటే అమ్మపురం గ్రామంలోని పెద్ద చెరువు తూము కూలిపోయి వృధాగా నీరు వెళ్ళిపోతున్న ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులకు ఫిర్యాదు చేసి తెలియజేసినా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అలాగే గ్రామాల్లోని చెరువుల్లో ఇటుక బట్టీలకు సారవంతమైన రేగడిని ఇటుక బట్టిలకు తరలిస్తుంటే మాత్రం వారికి సహకరిస్తుంటారు. ప్రశ్నించిన వారిపై వివిధ ఆరోపణలు చేస్తూ ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ పబ్బం గడుపుతున్నారు. వివరాల్లోకి వెళితే తొర్రూర్ మండలంలోని అమ్మాపురం పెద్ద చెరువు మొదటి అలుగు చిన్న తూము గత కొన్ని రోజులుగా తూము విరిగి కిందపడిపోయి నీరు వృధాగా పోతుందని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని రైతులు కొత్త వెంకట్ రెడ్డి, జనగాం శ్రీను, జి మోహన్, దారావత్ యాకన్నలు తెలియజేశారు, వృధాగా పోతున్న నీటిని అరికట్టడానికి తామే సొంతంగా ఇసుక నింపిన బస్తాలను అడుకట్ట వేశామని, అధికారులకు ఫిర్యాదు చేస్తే ఎవరు పట్టించుకోకుండా సమాధానం దాటవేస్తున్నారని ఇప్పుడే ఇలాగా ఉంటే ఇంకా వర్షాలు ముందుగా చాలా ఉన్నాయి అలా వదిలేస్తే ఒక చుక్క నీరు కూడా చెరువులో ఆగే అవకాశం లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అలుగుతూము మరమ్మత్తు చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

పంటల సాగులో శాస్త్ర సాంకేతికతను అవలంభించాలి

నవతెలంగాణ-గార్ల:

రైతులు పంటల సాగులో మెళుకువలు, శాస్త్ర సాంకేతికతను అవలంభించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి కె.రామారావు అన్నారు. గార్ల లో వెదజల్లే పద్ధతి లో వరి పంటను వేసిన రైతు వరి పొలాన్ని శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. వెదజల్లే పద్దతిలో రైతుకు లాభదాయకంగా ఉంటుందని ఈపద్ధతి లో ఒక ఎకరానికి రూ. ఆరు వేల నుండి ఏడు వేల వరకు రైతుకు పెట్టుబడి ఆదా అవుతుందని, నారు మడి పెంచే అవసరం ఉండదని, నాటు కూలీ ఆదా అవుతుందని చెప్పారు.ఎకరానికి పది కేజీల విత్తనాలు సరిపోతాయని, చీడ, పీడల ఉధృతి తక్కువగా ఉంటుందని, పది రోజుల ముందు గానే కోతకు వస్తుందనిన్నారు. వెదజల్లిన 20-25 రోజుల వ్యవధిలో కలుపు మందును స్ప్రే చేసి కలుపు సమస్యలను అధిక మించాలని, ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఇవో ప్రశాంత్, రైతులు ఉన్నారు.



సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-గార్ల:



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాంపురం సొసైటీ డైరెక్టర్ పతంగి సత్యనారాయణ కుటుంబాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎంపిపి బట్టు నాగరాజు, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ లు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులుగా ఉన్న సత్యనారాయణ మరణం విచారకరమని సత్యనారాయణ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లావేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మహిళా సాధికారిక భవనం ప్రారంభం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో మహిళ సాధికారత భవనం గతంలో మహిళల సౌకర్యం కొరకు మండల పరిషత్ సాధారణ నిధుల నుండి నిర్మించారు. అసంపూర్తిగా ఉండటం వల్ల మిగతా పనులు పూర్తిచేసి మహిళా భవనం స్థలదాత బొంత లక్ష్మి చే ప్రారంభం చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ చైర్మన్ వోలం చంద్రమోహన్, ఎంపీటీసీ గూగులోతు సునిత దస్రునాయక్, ఐకెపి ఎపిఎం రాజీవ్, ప్రత్యేక అధికారి శివప్రసాద్, పంచాయతీరాజ్ ఎఈ మానస, వివోఎలు విమల, స్వాతి, సమైక్య అధ్యక్షురాలు దాసరి పద్మ, అఖిల, సుమలత,, ఏకాంబరం, లక్ష్మీ ,మల్లయ్య, భిక్షపతి, ప్రభాకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



ఇనుగుర్తి బొడ్లాడాకు వెళ్లే బస్సును తొందరగా ఈరోడ్డులో ప్రారంభించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీనివాస్, యాకన్న, వెంకన్నలు మాట్లాడుతూ మా పిల్లలు మండల కేంద్రంలోని ఉన్న ఆదర్శ పాఠశాలలు చదువుతున్నారని, పాఠశాలకు వెళ్లేందుకు గతంలో బస్సు సౌకర్యం ఇనుగుర్తికి చెందినటువంటి బస్సు ఉండేదని, అది ఇప్పుడు ప్రారంభం కాక పాఠశాలకు వెళ్లే విద్యార్థులు బొడ్డడ బ్రాహ్మణ కొత్తపల్లికి చెందిన పేద విద్యార్థులు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నారని మధ్యలో మా పిల్లలకు ఎలాంటి రక్షణ లేకుండా ఉందనిన్నారు. బస్సు సౌకర్యం కల్పించినట్లయితే ఆయా గ్రామాలలో ఎక్కి ఆ పాఠశాల ముందు దిగి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉందని అన్నారు తక్షణమే బస్సును పునరుద్ధరించాలని డీఎంను ఈసందర్భంగా కోరారు.

కస్నా తండాలో ఘర్షణ.. తండ్రి కొడుకులపై దాడి..

ఒకరికి గాయాలు.. ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ -మరిపెడ



భూతగాదాలో అన్న కుటుంబంపై తమ్ముడు, మరికొందరు కలిసి వ్యవసాయ భూమిలోనే కత్తి, రాళ్లతో దాడి చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని భూక్య తండా గ్రామ పంచాయతీ పరిధి కస్నా తండా లో శుక్రవారం వెలుగుచూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. భూక్య తండా జీపికి చెందిన మాలోతు బిక్కుకు తండా పరిధిలో 10గుంటల భూమి కలదు. దానిని ఆనుకొని కుమార్తెకు మరో 6గుంటల భూమి ఉంది. అయితే సదరు భూమిని బిక్కు వేరే వారికి విక్రయించాడు. కాగా సదరు భూమికి సంబంధించి సరిహద్దులు కొన్నవారికి చూపిస్తుండగా బిక్కు తమ్ముడు మాలోత్ చంద్రకాంత్, భార్య కుమారులతో కలిసి వ్యవసాయక్షేత్రం వద్దకు చేరుకుని గెట్టు రాళ్లు సరిచేస్తుండగా బిక్కుతో గొడవ పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలోనే బిక్కు, అతడి కుమారుడిపై చంద్రకాంత్ కుటుంబసభ్యులు మరికొంత మంది వ్యక్తులతో కలిసి దాడి చేసినట్లు బాధితుడు తెలిపాడు. ఈ దాడిలో బిక్కు కుమారుడికి దేహమంతా గాయాలవగా, అడ్డు వచ్చిన బిక్కు సోదరిని సైతం రాయితో మోదగా తలకు గాయమైంది. కాగా ఈ హద్దు విషయంలో ఏళ్ల తరబడి వివాదం నడుస్తుండటంతో పోలీసు పీసీ సహాయంతో బిక్కు వ్యవసాయక్షేత్రంలోకి వెళ్లగా పోలీసు కానిస్టేబుల్ ఎదుటే దాడి చేసినట్లు బాధితులు తెలిపారు. బాధితుడు బిక్కు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరిపెడ ఎస్ఐ గంద్ర సంతోష్ తెలిపారు.

రాజకీయ ఎదుగుదల ఓర్వలేకే దాడి..

భూక్య తండా గ్రామ పంచాయతీ నుంచి తన రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేకే మాజీ సర్పంచ్ కావాలని కుటుంబంలో తగాదాలు పెడుతున్నట్లు బాధిత మాలోత్ బిక్కు ఆరోపించాడు. ఉల్లేపల్లి పాత జీపీ పరిధిలో కాంగ్రెస్ పట్టు పెంచుకోవటంతో తనను అడ్డు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. తనకు తన కుటుంబానికి ప్రాణా హాని ఉందని, పోలీస్ స్టేషన్ కు వెళ్లినా కొడతామంటూ కర్రలతో వీధుల్లో హల్చల్ చేస్తున్నారని వాపోయారు. పోలీసుల ఎదుటే తమ కుటుంబంపై దాడి చేయటంతో భయాందోళనలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశాడు.

ఉద్యోగ విరమణ అభినందన సభ

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శుక్రవారం ఫిజికల్ డైరెక్టర్ జి. నాగయ్య ఉద్యోగ విరమణ అభినందన సభను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి బి. పూల్ చంద్, పాఠశాల పూర్వ ఉపాధ్యాయ సిబ్బంది బసవ వెంకటేశ్వర్లు, కొమిరె ఉప్పలయ్యలు పాల్గొని ఆయన విద్యా రంగంలో వివిధ పాఠశాలలలో విద్యార్థులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సభలో ఎంఈఓ బి.పూల్ చంద్ మాట్లాడుతూ.. మానసిక దఢత్వానికి శారీరక దఢత్వం అవసరమని, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని కలిగి ఉన్నప్పుడే వారు దఢంగా ఉంటారనీ తద్వారా విద్యాభ్యాసంలో చురుకుగా ఉంటారని విద్యార్థుల కెరీర్ కు ఇది అత్యంత అవసరమని, వ్యాయామ ఉపాధ్యాయులుగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడంలో నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న నాగయ్య అంకితభావంతో కషి చేశారని, నేటితరం ఉపాధ్యాయులకు వారి మార్గం ఆదర్శనీయమని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు ప్రముఖులు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో భిక్షం, రవీందర్ నాయక్, లక్ష్మయ్య, సరోజ, సుధాకర్, దస్తగిరి, శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీరామ్, ధనుంజయ, రామేశ్వర్ రావు, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

స్త్రీపురుష సమానత్వం కై పోరాడుదాం స్త్రీలపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరం అరికడుదామని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పగిడి పాల తిరుపతక్క తెలిపారు. తొర్రూరు డివిజన్ మహాసభ శు క్రవారం నెల్లికుదురు మండలంలోని సౌల తండా గ్రామపంచాయతీ శివారు శనగకుంట తండా లో కామ్రేడ్ అను సూరక్క నగర్ ఆలకుంట్ల దర్గమ్మ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పగిడి పాల తిరుపతక్క మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టడంలో మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహరిస్తున్నాయన్నారు ముఖ్యంగా పసిపాపల పైన, ఆదివాసి, దళిత బలహీన వర్గాల మహిళలపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం ఈ ప్రభుత్వాలకు సరైందికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు సామ రజిత, ఎస్ కవిత, ఎండి. కవిత, కత్తుల ఉపేంద్ర, ఉడుగుల కనకమ్మ, ఐలమ్మ భూలక్ష్మి, బుజ్జి మంగమ్మ, రామ భద్రమ్మ అరుణ, మంజుల, కాంతమ్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

అంతరాయం లేని విద్యుత్తు అందించడమే లక్ష్యం: డీఈ

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రజలకు అంతరాయం లేని విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు డిఈ మధుసూదన్ తెలిపాడు శుక్రవారం మునిగిల వీడు సబ్‌స్టేషన్‌పరిధిలో ఉన్న విద్యుత్ పోళ్లకు నెంబర్లు వేయించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ లో 17 33 కెవి ఫీడర్ ఛానల్ ఉన్నాయని మరియు 31 సబ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు వాటి పరిధిలో ఉన్న విద్యుత్తు పోళ్లకు నంబర్లు వేస్తున్నట్టు తెలిపారు ప్రతి సోమవారం నిర్వహించే విద్యుత్ పై ప్రజావాణి సోమవారం నిర్వహించే కార్యక్రమానికి మీకు ఏదైనా విద్యుత్ దారులు ఏదైనా సమస్య ఉంటే రాతపూర్వకంగా రాసి విద్యుత్తు మండల ఆఫీసు లలో అందించినట్లయితే మీ సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ప్రజానాట్య మండలి తరగతులను జయప్రదయం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజానాట్యమండలి నిర్మాణం కోసం కళాకారులు సైనికుడిలా పని చేయాలని ప్రజానాట్యమండలి మహబూబాబాద్ జిల్లా నిర్మాణ బాధ్యులు సుర్ణపు సోమయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు స్థానిక పెరుమాళ్ళ జగన్నాథం భవన్‌లో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం అలవాల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సూర్ణపు సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వివిధ కళారూపాలను ప్రదర్శిస్తున్న కళాకారులను గుర్తించి వారి హక్కుల సాధనకై పోరాడాలని అన్నారు. ప్రజానాట్యమండలి మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క సైదులు మాట్లాడుతూ కళా రంగంలో పనిచేస్తున్న కళాకారులను రాజకీయ చైతన్యం కల్పించాలని లక్ష్యంతో ప్రజానాట్యమండలి రాజకీయ శిక్షణ తరగతులు ఖమ్మంలో మంచి కంటి భవన్‌లోని జులై 12 13 14 తేదీలలో జరగనున్నాయని కళాకారులు తరగతులను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జంగం ఉప్పలయ్య, మచ్చ వెంకన్న, మాంకాల హరిత, మన్నెం మల్లేష్, మాంకాల రాజు, అచ్చ నాగేష్ వడ్డూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
శనివారం | జూన్ 29, 2024 | www.navatelangana.com

బాధితులకు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మూడు సెల్‌ఫోన్లను బాధితులకు శుక్రవారం పోలీసులు అందజేశారు. ఈసందర్భంగా ఏనుమాముల సీఐ పులి రమేష్ మాట్లాడుతూ వివిధ కారణాలతో మిస్సింగ్ అయిన మూడు సెల్ ఫోన్ లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఏనుమాముల టెక్ టీమ్ ఆచూకీ కనుగొందన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వాటిని బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. వివిధ కారణాలతో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరీకి గురైన బాధితులు ఆందోళన చెందకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ విధానం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. ఈసందర్భంగా సీఐ పులి రమేష్, ఎస్ఐ పోగుల శ్రీకాంత్‌లు టెక్ టీమ్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ విజయ్‌ని అభినందించారు.



వనదేవతలను మంత్రి సీతక్క సందర్శన

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారంలోని సమ్మక్క, సారలమ్మ వనదేవతలను శుక్రవారం సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వన దేవతలను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ పిశ్రీజతో కలిసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాజేంద్రం, పూజరుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గా రావు, స్థానిక తహసీల్దార్ రవీందర్, పూజారులు సిద్దబోయిన మునెందర్, కాక సారయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, పూజారులు, ఎండోమెంట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

నవతెలంగాణ-సంగెం

మండలంలోని గవిచర్ల, ఎల్గూర్ స్టేషన్, ఏల్గూర్ రంగంపేట గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన గుళ్లపల్లి సాయిలు, గుళ్ళపల్లి కుమార్, బోల్ల కుమార్,బోనాల కష్ణమూర్తి,ఆశ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, సీనియర్ నాయకులు నిమ్మగడ్డ వెంకన్న, నాయకులు జనగాం శ్రీనివాస్, దోనికేల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌కు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన ఆదాబ్ హైదరాబాద్ విలేఖరి కొల్లూరి నాగరాజు కుమారుడు కొల్లూరి రేవంత్‌కుమార్ ఇటీవల జరిగిన ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, మహిళ నాయకురాలు సావిత్రి, సుల్తానా కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం పూర్ణచందర్, భాస్కర్, కుమారస్వామి, కొమ్ము రమేష్, రాజు, పాపారావు, కిషన్, వెంకన్న, శంకర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

లక్నవరం చెరువు తూముల మరమ్మతులు పూర్తి

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని రైతాంగానికి కల్పతరువు లాంటి లక్నవరం చెరువు తూముల మరమ్మతుల పనులు దాదాపు పూర్తికావచ్చాయని నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. ఏఈలు అర్షద్, క్రాంతి, ఉపేం7దర్‌రెడ్డి, డీఈఈ శ్రీనివాస్ నిరంతరం నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. 90శాతానికి పైగా పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం చెరువు తూముల మరమ్మతుల కోసం సుమారు రూ.22లక్షలు కేటాయించి టెండర్ ద్వారా మరమ్మతు పనులు ప్రారంభించినట్టు తెలిపారు. వర్షాకాలం సమీపించినందున పనులు ప్రారంభంలో ఆలస్యం కావడంతో రైతులు అసంతప్తి వ్యక్తం చేశారని, కాంట్రాక్టర్ కూడా సకాలంలో పనులు పూర్తి చేస్తామా లేదా అన్న సందేహం కలిగిందని, ఈ క్రమంలో తూముల మరమ్మతులు పూర్తి చేయగలిగామని అన్నారు. క్వాలిటీతో కూడిన పనులు నిర్వహించాలని తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇంజనీర్‌ల అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గుత్తేదారు శ్రీకాంత్ మాట్లాడుతూ... తన కుటుంబం పూర్తిగా వ్యవసాయ రైతు కుటుంబం అని తన తాత తండ్రి అందరూ ఈ చెరువు కింద వ్యవసాయం చేసి జీవనం సాగించిన వారేనని అన్నారు. నాణ్యత పనుల విషయంలో ఎక్కడ రాజీపడకుండా అధికారుల పర్యవేక్షణలో మరమ్మతు పనులు దాదాపు పూర్తి చేసినట్టు తెలిపారు. చిన్న చిన్న పనులు ఉన్నాయని ఒకటి రెండు రోజుల్లో పూర్తవుతాయన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

విద్యుద్ఘాతంతో రెండు పాడి గేదెలు మృత్యువాత

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పిట్టల పోశాలు, మల్లబోయిన కృష్ణలకు చెందిన రెండు పాడి గేదెలు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కామారం శివారులో మేత కోసం వెళ్లడంతో మినీ ట్రాన్స్ఫార్మర్ వైర్లకు ప్రమాదవశాత్తు తగిలి రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి. వాటి విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని బాధిత రైతులు కోరారు.



మాజీ ప్రధాని పీవీని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం : పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట



మాజీ ప్రధాని, తెలుగు బిడ్డ పీవీ నర్సిం హారావును కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండంలోని లక్నెపెల్లి గ్రామంలో పీవీ స్మారక భవనంలో పీవీ 103వ జయంతి నిర్వ హించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ భారత ప్రధానిగా పీవీ ఎనలేని సేవలందించా రన్నారు. నాడు, నేడు కాంగ్రేస్ ప్రభుత్వం పీవీ సేవలను గుర్తించలేకపోవడం దురదుష్టకరమ న్నారు. నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం పీవీ ఈ దేశా నికి అందించిన విలువైన సేవలకు గుర్తింపుగా భారతరత్న ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపిందని గుర్తు చేశారు. ఆలస్య మైన ప్రధాని మోడీ ప్రభుత్వం పీవీకి భారతరత్న ఇచ్చి తన గొప్పతనాన్ని గుర్తించడం హర్షనీయ మన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పీవీ జన్మించిన లక్నెపెల్లి గ్రామానికి గౌరవాన్ని తీసుకొచ్చేలా పీవీ కూతురు, ఎమ్మెల్సీ వాణిదేవి చోరవతో అభి వృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, ఎంపీపీ మోతె కలమ్మ, జెడ్పీటీసీ జయమ్మ, బీఆర్ఎస్ నాయకులు సత్యనారా యణ, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్‌లు గొడిశాల రాంబాబు, కొడారి రవి, నాయకులు పొన్నం మొగిళి, గోనె యువరాజు, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, మండల శ్రీనివాస్, పుల్లూరి స్వామి తదితరలు పాల్గొన్నారు.

కాట్రపల్లిలో 'డబుల్' ఇండ్లను అక్రమించుకున్న పేదలు

నవతెలంగాణ - రాయపర్తి



వర్షం ప్రభావంతో ఉండడానికి సరైన గృహలు లేని పేద ప్రజలు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకున్న ఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. మండలం లోని కాట్రపల్లి ఎస్సీ కాలనీకి చెందిన నిరుపేదలు మాట్లాడుతూ.. గ్రామంలో గత బీఆర్ఎస్ ప్రభు త్వం 40 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా ఇండ్లను పంపిణీ చేయలేదని తెలిపారు. ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం రావడంతో ఉండడానికి సరైన గూడు లేక స్వచ్ఛందంగా ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వెళ్లినట్లు తెలిపారు. తాము డబుల్ బెడ్ రూమ్ లో ఉండడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అవకాశం కల్పించాలని కోరారు.



ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఎంపీపీ కందగట్ల కళావతినరహరి

నవతెలంగాణ-సంగెం

కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలోని 6వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థుని లకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నోట్ బుక్స్, టెక్స్ బుక్స్, యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె. నీలిమ,ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, ఏపీఎం కిషన్, పాఠశాల ఉపాధ్యాయినిలు, తదితరులు పోల్గొన్నారు.

బిజినెస్

శ్రీరామ్ ఫార్మ్ నుంచి ఐదు పంట సంరక్షణ ఉత్పత్తులు



హైదరాబాద్ : ఐదు రకాల నూతన తరం పంట సంరక్షణ, స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ ఉత్పత్తులను ఆవిష్కరించినట్లు శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ తెలిపింది. హైదరాబాద్‌లో వీటిని ఛానెల్ భాగస్వాముల సమక్షంలో విడుదల చేసినట్లు ఆసంస్థ పేర్కొంది. కలుపు నిర్వహణ పరిష్కారానికి శ్రీరామ్ బికుటాను పరిచయం చేసినట్లు వెల్లడించింది. అదే విధంగా తన క్రిమిసంహారక పోర్ట్‌ఫోలియోలో శ్రీరామ్ సైషో, శ్రీరామ్ క్రోన్, శ్రీరామ్ ట్రెక్చురల్, స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ అయినా శ్రీరామ్ ప్రోటోబజ్‌ను పరిచయం చేసినట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ చబ్రా తెలిపారు.

ఏపీ, తెలంగాణ రైతులకు స్వరాజ్ అధునాతన పడ్లింగ్ సొల్యూషన్స్



నవతెలంగాణ - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో ప్రత్యేకంగా మాగాణి నేలల్లో సాగులో తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు మహీంద్రా గ్రూప్లో భాగమైన స్వరాజ్ ట్రాక్టర్స్ సమగ్రమైన పడ్లింగ్ సొల్యూషన్స్ను అందిస్తోంది. స్వరాజ్ 843 ఎఫ్ఎం, 742 ఎస్సీ, 744 ఎఫ్ఎస్ఈ మరియు స్వరాజ్ 855 ఎఫ్ఎస్ఈ అనే స్వరాజ్ మోడల్స్ లో అధునాతన ఫీచర్లు పొందుపర్చబడ్డాయి. ఇవి అధిక సామర్థ్యంతో, మెరుగైన నియంత్రణతో, ఉపయోగించేందుకు మరింత సులభతరంగా ఉంటాయి. తద్వారా రైతులకు పడ్లింగ్ పనుల్లోను, వరి సాగులోను ఇవి సరైన ఎంపిక కాగలవు. స్వరాజ్ ట్రాక్టర్లు 4-వీల్ డ్రైవ్ ఆప్షన్తో లభిస్తాయి. తడి, బురద నేలల్లో కూడా ఇవి అత్యుత్తమ కర్షణ సామర్థ్యాన్ని అందిస్తాయి. పనులు నిరాటంకంగా సాగేందుకు, జారి పడే సమస్యలు తలెత్తకుండా ఇవి సమర్థంగా పని చేస్తాయి. అంతేగాకుండా, ఇండిపెండెంట్ పవర్ టేక్-ఆఫ్ (ఐపీటీవో) వల్ల పీటీవో-చాలిత సాధనాలపై పూర్తి నియంత్రణ లభిస్తుంది. అలాగే పనితీరు, విశ్వసనీయత కూడా మెరుగ్గా ఉంటుంది. ఈ ట్రాక్టర్లలో 12 ఫార్వర్డ్, 3 రివర్స్ గేర్లతో విస్తృతమైన స్పీడ్ శ్రేణి ఉంటుంది.

టెక్ ప్లాట్‌ఫారమ్‌తో బీమా ఆఫర్‌ను పునర్నిర్వచిస్తున్న హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ సాధారణ బీమా సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, తన ప్రధాన కార్యాచరణ వ్యాపార ప్రక్రియల పునరుద్ధరణతో ఒక మైలురాయి చేరవను సగర్వంగా ప్రకటిస్తోంది. డక్ క్రీక్ ప్లాట్‌ఫారమ్‌కు చెందిన నూతన-తరపు సాంకేతిక సామర్థ్యాలను ఉపయోగించుకోవడం, భారీ కార్యాచరణ సామర్థ్యాలతో 'డిజిటల్ ఫస్ట్' బీమా సంస్థ నిబద్ధత దిశగా సంస్థ ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరణతో, బీమా సంస్థ ఇప్పుడు వినియోగదారులకు మెరుగైన అంతరాయం లేని, సహజమైన అనుభవాలను అందించేందుకు మరియు మెరుగైన హైపర్ పర్సనలైజ్డ్ బీమా పరిష్కారాలను అందించేందుకు సిద్ధంగా ఉంటుంది. అంతేకాకుండా, ఈ నూతన-తరపు సాంకేతికత బీమాను మరింత సరసమైనదిగా, ఎక్కువమంది వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అనుకూలీకరించిన ఉత్పత్తుల రోల్-అవుట్, నూతన తరపు ఇన్‌సర్‌టెక్‌లతో టై-అప్ చేయడం ద్వారా ఎక్కువ విభాగాలకు నూతన వినియోగదారులు చేరుకునేందుకు బీమా సంస్థను అనుమతిస్తుంది.

జైస్వాల్‌ను ఓపెనర్ పంపించాలి: శ్రీశాంత్

నవతెలంగాణ - హైదరాబాద్

ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ 2024లో రోహిత్ శర్మతో కలిసి ప్రారంభించడంపై ప్రముఖ క్రికెటర్ శ్రీశాంత్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యశస్వి జైస్వాల్‌ను చూడటానికి నేను ఇష్టపడతాను అని పేర్కొన్నారు. "విరాట్ కోహ్లి మూడవ స్థానంలో (నంబర్ 3) వస్తున్నందున ఈ టీ20 ఫార్మాట్లో రోహిత్ శర్మతో కలిసి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్ ప్రారంభిస్తే బాగుంటుంది. ఈ విషయంలో విరాట్ కోహ్లి వద్ద తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించే స్వేచ్ఛ యశస్వి జైస్వాల్కు ఉంటుంది. నా తర్వాత బ్యాటింగ్ చేసేందుకు విరాట్ భాయ్ (విరాట్ కోహ్లి) ఉన్నాడనే ధైర్యంతో రోహిత్ శర్మ షీట్-యాంకర్ పాత్రను పోషిస్తే, యశస్వి జైస్వాల్ స్వేచ్ఛగా ఆడేందుకు అవకాశం ఉంటుంది. విరాట్ కోహ్లి వచ్చి ఇన్నింగ్స్ను స్థిరీకరించి స్కోర్ను బోర్డుపై ఉంచుతాడు లేదా యశస్వి జైస్వాల్ బౌలింగ్ తర్వాత ఓపెనింగ్ చేయడం, విరాట్ కోహ్లి వచ్చి రోహిత్ శర్మతో ఆటను ముగించడం వంటివి ఏమీ ఇబ్బంది కలిగించవు" అని అభిప్రాయపడ్డారు. ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2024 డిస్నీ హాట్‌స్టార్లో మొబైల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది.

ఒకే వేదికపైకి చంద్రబాబు, రేవంత్..

- వచ్చే నెల 20,21 తేదీల్లో హైదరాబాద్‌లో కమ్మ మహాసభ
- హాజరుకానున్న ఇరువురు సీఎంలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌లు ఒకే వేదికను పంచుకోనున్నారు. వచ్చే నెల 20,21 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే కమ్మ మహాసభకు వారిద్దరూ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. సీఎంలుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రబాబు, రేవంత్ ఇప్పటి వరకూ కలుసుకోలేదు. అందువల్ల జులైలో వారి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. గత డిసెంబరులో రేవంత్ సీఎంగా ప్రమాణం చేసినప్పటికీ... అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌తో భేటీ కాలేదు. అటు వైపు నుంచి జగన్ కూడా రేవంత్‌ను కలవలేదు. ఈలోగా ఏపీలో ఎన్నికలు రావటం, ఆ తర్వాత జగన్ ఓడిపోవటం చకచకా జరిగాయి. అనంతరం చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రేవంత్‌కు ఆహ్వానం అందిందా? లేదా ? అన్నది తెలియదు గానీ, ఆయన ఆ కార్యక్రమానికి హాజరు కాలేదు. చంద్రబాబు ఎన్డీయే కూటమిలో ఉన్న నేపథ్యంలో... ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎంగా రేవంత్ ఆ కార్యక్రమానికి గైర్హాజరయ్యారనే అభిప్రాయాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో త్వరలో జరగబోయే వీరిద్దరి భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఒకే వేదికను పంచుకోనున్న సీఎంలు ఇరు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలపై చర్చిస్తారా? లేదా..? అన్నది వేచి చూడాలి. కాగా కమ్మ మహాసభకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కూడా హాజరుకానున్నారని నిర్వాహకులు జెట్టి కుసుమకుమార్ తెలిపారు.

పాడి రైతులు ఆందోళన చెందొద్దు

- విజయా డెయిరీ ప్రకటన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

విజయ తెలంగాణ పాడి రైతులకు గిట్టుబాట ధర కల్పించాలనే సదుద్దేశంతో ఎన్నడూ లేని విధంగా పాల సేకరణ ధరను పెంచామని విజయ డెయిరీ అని ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో పాలసేకరణ పెరగడంతో రైతులకు చెల్లించాల్సిన బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నదని తెలిపింది. రైతులు ఆందోళన చెందొద్దనీ, త్వరలోనే బకాయి బిల్లులు చెల్లిస్తామని రైతులకు విజ్ఞప్తి చేసింది.

గెస్ట్ లెక్చరర్లు కొనసాగింపు

- ఇంటర్ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1,654 మంది గెస్ట్ లెక్చరర్లను 2024-25 విద్యాసంవత్సరంలో కొనసాగిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ విద్యాశాఖ కమిషనర్ శృతి ఓజా శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. గత విద్యాసంవత్సరంలో పనిచేసిన వారిని ప్రస్తుత విద్యాసంవత్సరంలోనూ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఉత్వర్వులను విడుదల చేయడం పట్ల గెస్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామెర ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్ హర్షం ప్రకటించారు.

జులై 18 నుంచి డీఎస్సీ రాతపరీక్షలు

ఆగస్టు 5 వరకు నిర్వహణ

- ఆన్‌లైన్‌లో రోజు రెండు విడతల్లో
- పూర్తిస్థాయి షెడ్యూల్ విడుదల



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మెగా డీఎస్సీ రాతపరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో ఆన్‌లైన్‌లో వచ్చేనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆగస్టు ఐదో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. పోస్టు కేటగిరీ, మాధ్యమం వారీగా డీఎస్సీ రాతపరీక్షలకు సంబంధించిన పూర్తిస్థాయి షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం విడుదల చేశారు. మెగా డీఎస్సీకి 2,79,966 దరఖాస్తులొచ్చిన విషయం తెలిసిందే. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సంగతి విదితమే. ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో రెండో విడతల్లో రాతపరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. వచ్చేనెల 18న మొదటి విడతలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్), స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) తెలుగు మాధ్యమం అభ్యర్థులకు రాతపరీక్షలుంటాయని పేర్కొన్నారు.

రెండో విడతలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ) పోస్టుకు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, కన్నడ, తెలుగు మాధ్యమాల్లో పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు.

అదేనెల 19న మొదటి విడత, రెండో విడతలో ఎస్జీటీ తెలుగు మాధ్యమం అభ్యర్థులకు పరీక్షలుంటాయని వివరించారు. ఆగస్టు ఐదో తేదీన మొదటి విడతలో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు మాధ్యమంలో, రెండో విడతలో లాంగ్వేజ్ పండిట్ (హిందీ) అభ్యర్థులకు రాతపరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

మెగా డీఎస్సీ ఆన్‌లైన్‌లో రాతపరీక్షల వివరాలు

పరీక్ష తేదీ	కేటగిరీ	మాధ్యమం
జులై 18న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్)	తెలుగు
	స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్)	
రెండో విడత	పీఈటీ	హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, కన్నడ
జులై 19న మొదటి విడత	ఎస్జీటీ	తెలుగు
రెండో విడత	"	"
జులై 20న మొదటి విడత	ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్)	ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్)	తెలుగు, ఉర్దూ
జులై 22న మొదటి విడత	ఎస్జీటీ	తెలుగు
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్)	ఇంగ్లీష్,
హిందీ, కన్నడ		
		మరాఠీ, తెలుగు, ఉర్దూ
జులై 23న మొదటి విడత	ఎస్జీటీ	ఇంగ్లీష్, తెలుగు
రెండో విడత	"	తెలుగు
జులై 24న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (బయలాజికల్ సైన్స్)	తెలుగు
జులై 25న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)	--
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్	(ఉర్దూ, తెలుగు,ఇంగ్లీష్, మరాఠీ)
జులై 26న మొదటి విడత	లాంగ్వేజ్ పండిత్ (తెలుగు)	--
	ఎస్జీటీ	హిందీ, బెంగాలీ, కన్నడ తమిళం, ఉర్దూ, మరాఠీ
రెండో విడత	పీఈటీ	తెలుగు
జులై 30న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (సోషల్)	హిందీ,
తెలుగు, ఉర్దూ, మరాఠీ		
రెండో విడత	"	ఇంగ్లీష్, తెలుగు
జులై 31న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్)	తెలుగు
		హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ,
మరాఠీ		
	స్కూల్ అసిస్టెంట్ (బయలాజికల్ సైన్స్)	తెలుగు
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్)	తెలుగు, ఉర్దూ
ఆగస్టు 1న మొదటి విడత	ఎస్జీటీ	ఇంగ్లీష్, తెలుగు
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్ (సోషల్)	తెలుగు
ఆగస్టు 2న మొదటి విడత	లాంగ్వేజ్ పండిట్ (తెలుగు)	--
రెండో విడత	స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్)	తెలుగు, ఉర్దూ
	స్కూల్ అసిస్టెంట్ (హిందీ, కన్నడ, మరాఠీ, సంస్కృతం, ఉర్దూ)	
ఆగస్టు 5న మొదటి విడత	స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్)	ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు
రెండో విడత	లాంగ్వేజ్ పండిట్ (హిందీ)	

సీపీఎస్‌ను రద్దు చేయండి

- ఆదాయపు పన్ను పరిమితిని పెంచండి
- కేంద్ర ఆర్థిక మంత్రికి టీఎన్జీవో, టీజీవో వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని టీఎన్జీవో, టీజీవో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఆదాయపు పన్ను పరిమితిని రూ.రెండున్నర లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచాలని కోరాయి. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కె నిర్మలాసీతారామన్‌ను శుక్రవారం టీఎన్జీవో, టీజీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఏటూరి శ్రీనివాసరావు నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ఉన్న పన్ను విధానంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్లు దాదాపుగా మూడు నెలల వేతనాన్ని ఆదాయపన్ను పరిధి కింద కోల్పోతున్నారని తెలిపారు. మెడికల్ ఖర్చులు, విద్య మీద పెట్టే ఖర్చులు పెరుగుతున్న సందర్భంగా అదనంగా రూ.ఏడున్నర లక్షలకు ఆదాయపు పన్ను పరిమితిని పెంచాలని పేర్కొన్నారు. సేవింగ్ పరిమితిని రూ.ఒకటిన్నర లక్షల నుంచి రూ.నాలుగు లక్షలకు పెంచాలని కోరారు. హౌసింగ్ రుణాల మీద వడ్డీని రూ.4.50 లక్షలకు పెంచాలని సూచించారు. మెడికల్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి రూ.25 వేల పరిమితిని రూ.50 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ అంశాల పట్ల కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీపీఎస్ రద్దు విషయంలో కేంద్రం పరిధిలో ఒక కమిటీని వేశామనీ, ఆ నివేదిక వచ్చిన తర్వాత అందులోని అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి తప్పకుండా సీపీఎస్‌ను రద్దు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఆదాయపన్ను పరిధి పరిమితి విషయంలో తప్పకుండా మోడీ ప్రభుత్వం వేతన జీవులను ఆదుకునే పద్ధతిలో అతి త్వరలో కొత్త విధానాన్ని తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ విషయంలో ఎవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం రాకుండా ఉండేటట్టు కేంద్ర ఆర్థిక శాఖ పక్షాన తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల ముత్యాల సత్యనారాయణగౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, టీజీవో నాయకులు రామారావు, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ పీవీ ఘాట్ వద్ద నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని, దేశ ప్రధానిగా ఆయన సేవలు మరువలేనివని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పీవీ జ్ఞానభూమి, పీవీ ఘాట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పీవీ నూతన ఆర్థిక విధానాల రూపాశిల్పి అని, భూసంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు తేవడంతో భారతదేశం ప్రపంచంలో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు.

ఫామ్ హౌస్‌కు పంపినా కేసీఆర్‌కు బుద్ధి రాలేదు

- ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి ఫామ్‌హౌస్‌కు పంపినా మాజీ సీఎం కేసీఆర్‌కు బుద్ధి రాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి విమర్శించారు.అధికారంపై ఆయన ఇంకా పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియాపాయింట్‌లో రామ్మోహన్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. సీఎం కుర్చీ నుంచి జనం లాగి పడేసినా కేసీఆర్ వాస్తవాన్ని గ్రహించడం లేదన్నారు. బాద్‌షా సినిమాలో బ్రహ్మానందం క్యారెక్టర్‌లా ఆయన తీరు ఉందన్నారు. ప్రజాపాలన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తావా? అని ప్రశ్నించారు. నిరుద్యోగుల సమస్యలంటూ కేటీఆర్ ఇంకా డ్రామాలాడుతున్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం వల్లే సీతారామ ప్రాజెక్టు ఆలస్యం

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం వల్లే సీతారామ ప్రాజెక్టు ఆలస్యమైందని సత్తుపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే మట్టా రాగమయి విమర్శించారు. ఆ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు వరప్రదాయని అన్నారు. 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు ట్రయల్ రన్ పట్ల రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. 2014 కు ముందే మూడు వేల కోట్ల అంచనాతో దుమ్ముగూడెం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిందనీ, కేసీఆర్ రీ డిజైన్ పేరుతో కాలయాపన చేశారని విమర్శించారు. రూ. 18,500 వేల కోట్లకు అంచనా వ్యయం పెంచారనీ, ప్రాజెక్టు పూర్తి చేయకుండా సగం తొవ్వి వదిలేశారని గుర్తు చేశారు. నిర్వాసితులకు పరిహారం కూడా ఇవ్వలేదని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ఏడాది 1.2 లక్షల ఎకరాలకు నీళు ఇవ్వబోతున్నట్టు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో టన్నల్‌ను వచ్చే ఏడాది పూర్తి చేసి సాగు నీరు అందిస్తామన్నారు. జిల్లాకు అండగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు ఆమె ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.

జాతీయ ఉత్తమ టీచర్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

- రిజిస్ట్రేషన్‌కు తుది గడువు జులై 15

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ ఏడాదికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుంచి కేంద్ర విద్యాశాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నదని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో వాటి సమర్పణకు వచ్చేనెల 15 వరకు గడువుందని పేర్కొన్నారు. దరఖాస్తులను http://nationalawardstoteachers.education.gov.in వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆ వెబ్‌సైట్‌ను సంప్రదించి ఎంపిక మార్గదర్శకాలు, ఇతర వివరాలను తెలుసుకోవాలని కోరారు.

దీర్ఘకాలిక ఆర్థిక లోటుపై అమెరికాకు ఐఎమ్ఎఫ్ హెచ్చరిక



అమెరికా లోటు బడ్జెట్లు, చేస్తున్న విపరీతమైన అప్పులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెరుగుతున్న ప్రమాదాన్ని తెలియజేస్తున్నాయని, అవి తక్షణమే పరిష్కరించబడాలని అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్-ఐఎమ్ఎఫ్) గురువారం హెచ్చరించింది. అమెరికా జాతీయ రుణం 35 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటోందని డేటా చూపిస్తుంది. తాజా గణాంకాల ప్రకారం, అమెరికా ఫెడరల్ బడ్జెట్ లోటు 2022 ఆర్థిక సంవత్సరంలో 1.4 ట్రిలియన్ నుంచి గత సంవత్సరం 1.7 ట్రిలియన్లకు పెరిగింది. ద్రవ్యలోటు ఈ సంవత్సరం 1.9 ట్రిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని అమెరికాలోని అధికారిక ఆర్థిక పర్యవేక్షణ సంస్థ అయిన కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ ఈ నెల ప్రారంభంలో అంచనా వేసింది. ఇది స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ)లో 7శాతానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇటువంటి అధిక లోటులు, అప్పులు అమెరికా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు పెరుగుతున్న ప్రమాదాన్ని, అధిక ఆర్థిక ఫైనాన్సింగ్ ఖర్చులకు, పరిపక్వ బాధ్యతలను సజావుగా జరగడానికి పెరుగుతున్న ప్రమాదాన్ని సూచిస్తాయి అని అమెరికా ఆర్థిక విధానాలపై జరిపిన సమీక్షలో ఐఎమ్ఎఫ్ పేర్కొంది. ఈ దీర్ఘకాలిక ఆర్థిక లోటులు నిరంతర విధానపరమైన లోపాలను సూచిస్తాయి. వీటిని అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది అని అది జోడించింది. జనవరి 2023లో చట్టబద్ధంగా 31.4 ట్రిలియన్ డాలర్లుగా నిర్ణయించబడిన రుణ పరిమితిని అమెరికా అతిక్రమించింది. అమెరికా ట్రెజరీ నుండి ఆసన్న దివాళా గురించి నెలల తరబడి హెచ్చరికల తర్వాత అధ్యక్షుడు జో బైడెన్ జూన్ 2023లో రుణ బిల్లుపై సంతకం చేశారు. అది జనవరి 2025 వరకు పరిమితిని నిలిపివేసింది. ఇది ప్రభావవంతంగా వచ్చే ఏడాది వరకు పరిమితులు లేకుండా రుణాలు తీసుకోవడాన్ని ప్రభుత్వం అనుమతించింది. బిల్లు ఆమోదం పొందిన రెండు వారాలలోపే రుణభారం 32 ట్రిలియన్లకు పెరిగింది. అప్పటినుండి పెరుగుతూనే ఉంది. అమెరికా దూకుడు వాణిజ్య విధానాల పెరుగుదలను ఐఎమ్ఎఫ్ తీవ్రంగా విమర్శించింది. చైనాతో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా వ్యాపార పరిమితుల విస్తరణ, 2023 బ్యాంక్ వైఫల్యాల ద్వారా వెల్లడైన దుర్బలత్వాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తాయని ఐఎమ్ఎఫ్ పేర్కొంది. అమెరికా అధిక వ్యయంపై తాజాగా ఐఎమ్ఎఫ్ ఈ హెచ్చరిక చేసింది. అమెరికా రుణం-స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ) నిష్పత్తి రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అత్యధికంగా ఉందని మంగళవారంనాడు ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఇసిడి)పేర్కొంది. డెట్(అప్పు)-టు-జీడీపీ నిష్పత్తి ని ఒక దేశం చేసిన అప్పులను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఉపయోగిస్తారు.

ఓఇసిడి ప్రకారం గత సంవత్సరం అమెరికా రుణం దాని జీడీపీలో లో 122 శాతానికి పెరిగింది.

ప్రపంచ గమనం

బ్రిక్స్‌లో చేరేందుకు కాంగో ఆసక్తి



బ్రిక్స్‌లో సభ్యత్వం పొందేందుకు తమ దేశ ఆసక్తిని రిపబ్లిక్ ఆఫ్ కాంగో అధ్యక్షుడు డెనిస్ సస్సౌ న్గెస్సో వ్యక్తం చేశారు. ఆఫ్రికన్ నాయకుడు ఈ వారం రష్యా చేరుకున్నారు. అక్కడ అతను అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశమయ్యారు. ఆఫ్రికా దేశం బ్రిక్స్‌తో సంబంధాలను పెంపొందించుకోవడానికి ఆసక్తి చూపుతుందని గురువారంనాడు రష్యా మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సస్సౌ న్గెస్సో నొక్కి చెప్పారు. 'బ్రిక్స్‌ను 2006లో బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా స్థాపించాయి. దక్షిణాఫ్రికా 2011లో చేరింది. ప్రస్తుతం రష్యా బ్రిక్స్ చైర్మెన్‌గా ఉంది. ఈ సంవత్సరం ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పూర్తి సభ్యులుగా మారినప్పుడు బ్రిక్స్ విస్తరించింది' అని తెలిపారు.

సస్సౌ న్గెస్సో మంగళవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన సందర్భంగా ఆఫ్రికన్ నాయకుడికి రష్యన్ ఆర్డర్ ఆఫ్ ఆనర్ లభించింది. రష్యన్ ఫెడరేషన్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో మధ్య సంబంధాల అభివద్ధి, పటిష్టతలకు ఆయన చేసిన గణనీయమైన కృషికి డెనిస్ సాసౌ న్గెస్సో ఈ అవార్డును అందుకున్నారు.

ఈ సమావేశంలో, రష్యా-కాంగోల సంబంధాల అభివద్ధికి సాసో న్గెస్సో గణనీయమైన వ్యక్తిగత సహకారం అందించాడని పుతిన్ మెచ్చుకున్నారు. సాసో న్గెస్సో రెండు రష్యా-ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశాలలో పాల్గొన్నారు. మేము అన్ని రంగాలలో మా సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నాము అని పుతిన్ చెప్పారు. రష్యా, రిపబ్లిక్ ఆఫ్ కాంగో దౌత్య సంబంధాల 60వ వార్షికోత్సవాన్ని ఈ సంవత్సరం జరుపుకుంటున్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని కాంగో గౌరవ కాన్సుల్ జోసెలిన్-పాట్రిక్ మాండ్‌జెలా ప్రకారం, సాసౌ న్గెస్సో ఉత్తర రష్యన్ నగరాన్ని కూడా సందర్శిస్తారు. అక్కడ స్థానిక గవర్నర్‌తో సమావేశమవటంతోపాటు అనేక కార్యక్రమాలలో పాల్గొంటారు. జూన్ ప్రారంభంలో, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కాంగోకు అధికారిక పర్యటన చేశారు. అక్కడ ఆయన దేశ నాయకత్వంతో చర్చలు జరిపారు. వాణిజ్యం, ఆర్థిక సంబంధాలను పెంపొందించడం, ఇంధన రంగ ప్రాజెక్టులను అభివద్ధి చేయడం, సైనిక-సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేయడంవంటి విషయాలపై లావ్రోవ్ చర్చించాడు.